ఈనాడు
కామారెడ్డి
మంగళవారం 29 ఆగస్టు 2017 16 పేజీలు



## జానపద పరవళ్లు

జిల్లా కేంద్రంలో సోమవారం రాత్రి పౌరసంబంధాల శాఖ భాషా సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ జానపద దినోత్సవం నిర్వహించారు. కళాకారుల ఆటపాటలు ఆకట్టుకొన్నాయి. భాగవతం, పల్లెసుద్దులు, ఒగ్గుకథ, బుర్రకథ, జానపద గీతాలు, కోలాటం, యక్షగానం వంటివి ప్రదర్శించారు.

...వివరాలు.. 16లో...

## నేడు మంత్రులు రాక

**కామారెడ్డి, న్యూస్‌టుడే:** రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డిలు మంగళవారం జిల్లాలో పర్యటించనున్నారు. భిక్కనూరు మండలం బస్వాపూర్ పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన, భిక్కనూరు మండల కేంద్రంలో పంచాయతీ భవనం ప్రారంభించనున్నారు. కామారెడ్డి మండల పరిషత్ కార్యాలయం నూతన భవనాన్ని మంత్రులు ప్రారంభిస్తారు. అనంతరం అధికారులతో ఈఎస్‌ఆర్ గార్డెన్స్‌లో సమీక్షించనున్నారు.. ఆయా కార్యక్రమాల్లో మంత్రులతో పాటు ప్రభుత్వవిప్ గంప గోవర్ధన్ పాల్గొననున్నారు.



కరుణించని యంత్రలక్ష్మి

వివరాలు.. 3లో...

అప్రమత్తంగా ఉంటే అంతా ప్రమోదమే



వివరాలు.. 11లో...



అక్క బాటలో నడిచేద్దామా !

వివరాలు.. 14లో...



# జలనిధి

### మిషన్ భగీరథకు నాబార్డు వెన్నుదన్ను

### అంతర్గత పైపులైను వ్యవస్థ ఏర్పాటుకు తొలగిన అడ్డంకులు

### సింగూరు ద్వారా లబ్ధిపొందే 20 మండలాలకు కేటాయింపులు




ఈనాడు, నిజామాబాద్

ఇంటింటికీ మంచినీరు ఇవ్వాలని ప్రభుత్వం మిషన్ భగీరథానికి శ్రీకారం చుట్టింది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో డిసెంబరు నాటికి నీళ్లు ఇవ్వాలని.. అందుకు సంబంధించి క్షేత్రస్థాయిలో పనులు పూర్తి కావాలని అధికారులకు లక్ష్యాన్ని విధించింది. అయితే నిధులు లేకపోవడంతో పథకంలో ముఖ్యమైన అంతర్గత పనులు నిలిచిపోయాయి. ఎట్టకేలకు నాబార్డు దయతలచడంతో నిధులు మంజూరు కానున్నాయి. దీంతో ఉమ్మడి జిల్లాలోని 19 మండలాల్లో పనుల్లో కదలిక వచ్చే అవకాశం ఉంది.


**ఉ**మ్మడి నిజామాబాద్ జిల్లా పరిధిలోని 19 మండలాల పరిధిలో 781, మెదక్ జిల్లా కంగ్టి మండలంలో మూడు కలిపి మొత్తం 784 ఆవాసాల్లో గొట్టపు మార్గాలు వేసి ఇంటింటికీ కుళాయి కనెక్షన్లు ఇచ్చేందుకు మార్గం సుగమమైంది.

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మిషను భగీరథలో అత్యంత కీలకమైనవి అంతర్గత పనులే (ఇంట్రా విలేజి పథకం). జలాశయాల వద్ద అధిక నీటి నిల్వ సామర్థ్యం ఉన్న సంపులు నిర్మించి వందల కి.మీ. పొడవునా భారీ పైపులైన్లు నిర్మించి, ఉపరితల ట్యాంకుల్లోకి నీటిని తరలించినంత మాత్రాన ఎలాంటి ప్రయోజనం ఉండదు. ప్రధానంగా (మిగతా 7లో)



| మండలం | నిధులు (రూ.లక్షల్లో) |
|---|---|
| లింగంపేట | 987.73 |
| నాగిరెడ్డిపేట | 913.29 |
| ఎల్లారెడ్డి | 994.41 |
| జుక్కల్ | 919.76 |
| పెద్దకొడపగల్ | 541.44 |
| మద్నూరు | 1207.16 |
| పిట్లం | 1043.15 |
| బిచ్కుంద | 1049.95 |
| నిజాంసాగర్ | 1109.79 |
| బాన్సువాడ | 1512.14 |
| నస్రుల్లాబాద్ | 526.72 |
| బీర్కూరు | 556.78 |
| కోటగిరి | 1116.27 |
| రుద్రూరు | 573.88 |
| వర్ని | 1802.77 |
| బోధన్ | 1833.47 |
| రెంజల్ | 1034.95 |
| నవీపేట | 1863.43 |
| ఎడపల్లి | 911.97 |

### నిధులు ఇలా




సింగూరు జలాశయం నీటి లభ్యత ఆధారంగా చేపడుతున్న మిషను భగీరథ (అంతర్గత గొట్టపు మార్గం) పనులకు నాబార్డు రుణం ఇచ్చేందుకు అంగీకరించడం ఉపశమనం కల్గిస్తోంది. నాబార్డు 85 శాతం నిధులు విడుదల చేయనుండగా, రాష్ట్ర ప్రభుత్వం 15 శాతం నిధులను సమకూరుస్తుంది. వాస్తవానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది జనవరి 10న రూ.205 కోట్లు కేటాయిస్తూ పరిపాలనా పరమైన అనుమతులు జారీ చేసింది. నిధుల కొరత కారణంగా విడుదల కాలేదు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం కోరుతూ నాబార్డుకు లేఖ రాసింది. ప్రభుత్వ అభ్యర్థనను పరిగణనలోకి తీసుకొన్న నాబార్డు నిధుల మంజూరుకు అంగీకారం తెలిపింది.

తెలంగాణ తాగునీటి సరఫరా ప్రాజెక్టు ( టీడబ్ల్యూఎస్పీ) పరిధిలో ఉన్న అంతర్గతపనులకు (ఇంట్రా విలేజి) ఆర్ఐడీఎఫ్ 23 కిందకు ప్రభుత్వం మార్పు చేసింది. నిధుల విడుదలకు ఆస్కారం ఏర్పడటంతో ప్రభుత్వం ఇందుకు సంబంధించి ఉత్తర్వులను ( జీవో ఆర్టీ నం:557) మూడు రోజుల క్రితం జారీ చేసింది



నేడు తెలుగు దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం మధ్యపేజీల్లో...

### వెయ్యేళ్లు విలసిల్లు అమ్మభాష

ఉగ్గుపాల నుంచి
ఊయలూపిన అమ్మభాష
తేనెలొలుకు తియ్యని భాష
సంస్కృతంలోని చక్కెర పాకంబు
అరవ భాషకన్న అమృతపురాశి
కన్నడంబుకన్న ఇంపైన తెలుగు
ఆంగ్లంబుకన్న అపురూపమైనది
దేశదేశాల్లో వెలుగొందు తల్లిభాష
మమకారపు లోగిలి మమ్ముగన్నది
వెయ్యేళ్లు విలసిల్లు నా తెలుగుభాష

# వడ్డింపు మరిచారు

### మూన్నాళ్ల ముచ్చటగా వడ్డీలేని రుణాలు

### రెండేళ్లుగా మహిళా స్వయం సహాయక సంఘాలకు అందని డబ్బులు

గ్రామైఖ్య సంఘాలు: 758

స్వయం సహాయక సంఘాలు: 17,769

స్వయం సహాయక సంఘాల సభ్యులు: 1,78,920


కామారెడ్డి

**స్వ**యం సహాయక సంఘాలకు వడ్డీ లేకుండా రుణాలను అందిస్తున్నామని.. వడ్డీ ప్రభుత్వమే భరిస్తుందని పాలకులు చెబుతున్న మాటలు ఆచరణలో అమలు కావడం లేదు. రెండున్నర సంవత్సరాల నుంచి మహిళా సంఘాలే బ్యాంకు రుణాలకు నెల నెలా వడ్డీని భరిస్తున్నాయి. వడ్డీ డబ్బులు తమ ఖాతాల్లో జమవుతాయని ఎదురుచూస్తున్నా ఎంతకూ నిధులు మంజూరు కాకపోవడంతో స్వయం సహాయక సంఘాల మహిళల్లో ఆందోళన పెరుగుతోంది. బ్యాంకుల్లో వడ్డీతో పాటు వాయిదా డబ్బును క్రమం తప్పకుండా చెల్లిస్తున్నారు. దీంతో చెల్లించాల్సిన కిస్తుల భారం తడిసి మోపెడవుతోంది. దీంతో స్వయం సహాయక సంఘాల మహిళలు బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి ద్వారా అప్పుతీసుకోవాలంటేనే భయపడుతున్నారు. స్త్రీనిధి, ఇతర పద్దుల కింద రుణాలు పొందుతూ నెల నెలా వాయిదాలను క్రమం తప్పకుండా చెల్లిస్తున్న సంఘాలకే లబ్ధి చేకూరుతుంది.

ఈనాడు పరిశీలన

**ఆశ... నిరాశ**

స్వయం సహాయక సంఘాల ద్వారా పొందే రుణాలకు వడ్డీ ఉండదని ఆశించారు. రుణాలు తీసుకొన్న మహిళలు స్వయం ఉపాధి పథకాలు, వివిధ అవసరాలకు వినియోగించుకొన్నారు. అయితే బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి రుణాలకు వడ్డీ (మిగతా 7లో)



# అక్కడ రోగాలు నిల్వ

## ఎలా తయారు చేస్తున్నారో.. వేటితో చేస్తున్నారో? ఎవరికీ కనిపించకుండా తయారీ కేంద్రాలు



**"నిజామాబాద్‌లో పేరొం దిన ఓ మల్టీప్లెక్స్‌లో ఏబీసీ రెస్టారెం ట్‌లో టాస్క్‌ఫోర్స్ బృందం దాడి చేయగా గడువు తేదీ ముగిసిన బ్రెడ్ అమ్ము తున్నట్లు బయట పడింది. మాంసం పదార్థాలు కూడా ప్యాకింగ్ చేసిన కవర్లలో కాకుండా విడిగా ఉన్నట్లు గుర్తించారు. ఓ యువకుడు లెగ్‌పీస్ ఆర్డర్ చేయగా అది దుర్వాసన రావటంతో ఈ విషయం వెలుగు చూసింది."**

**"నిజామాబాద్‌లోని ఓ మిఠాయి తయారీ గోదా ముపై గతంలో అధికారులు దాడి నిర్వహించారు. ఆ సమయంలో పూర్తిగా ఎండిన, గడువు ముగిసిన మిఠాయిలు గుర్తిం చారు. వీటిని నమూనా నిమిత్తం పంపగా కాలం చెల్లినవిగా తేల్చినట్లు సమాచారం. దీనిపై ఆహార కల్తీ నియంత్రణ విభాగం అధికారులు అధికారికంగా ప్రక టించాల్సి ఉంది."**

**"నిజామా బాద్ ఆర్టీసీ ప్రధాన బస్టాం డులో వారం కిందట ఓ దుకా ణంలో సమోసాలను వ్యక్తి కొనుగోలు చేశారు. ఆ సమో సాలు పూర్తి దుర్వాసన రావ టంతో వెంటనే అక్కడికి వెళ్లి నిలదీ శాడు. ఈ విషయం బయటకు పొక్క కుండా డబ్బులు తిరిగి ఇచ్చేశాడు. తమకు ఫిర్యాదు అందలేదు కదా అని అధికారులు సైతం ఎటువంటి చర్యలు తీసుకోలేదు."**

న్యూస్‌టుడే - ఇందూరు సిటీ

చంటి పిల్లలు తాగే పాల నుంచి మంచినీళ్ల వరకు కల్తీ అవుతున్నాయి. 'ఎందెందు వెతికినా అందందు కల్తీ' అన్నట్లుగా ప్రస్తుత పరిస్థితులు తయారయ్యాయి. ప్రత్యేకించి సినిమాహాళ్లు, బస్టాండ్లు, రైల్వేస్టేషన్లతో పాటు పేరొందిన హోటళ్లలోనూ ఏం తినాలన్నా ఆలోచించాల్సి వస్తోంది. ఏ నూనె వాడుతున్నారో? కాలం చెల్లిన రంగులు ఉపయోగిస్తున్నారో? పాడైన మసాలు వేస్తున్నారో? అని ఆలోచించక తప్పట్లేదు. కనీసం రోడ్ల పక్కన ఉండే హోటళ్లు, బండ్లపై మన కళ్లెదుటే ఆహార పదార్థాలు తయారు చేసి విక్రయిస్తుంటారు. కానీ, ఖరీదైన హోటళ్లు ఇతర ప్రాంతాల్లో వంటశాలలు మనకు ఏమాత్రం కనిపించవు. వీటిల్లో తినటం ఏమేరకు శ్రేయస్కరమన్నది ఆలోచించాల్సిందే. ప్రత్యేకించి అధికార యంత్రాంగం వీటిపైనా ప్రత్యేక దృష్టి సారించాల్సిన ఆవశ్యకత ఉంది.

### అంతటా అదే పరిస్థితి

నిజామాబాద్ జిల్లాలో ఆహార పదార్థాల కల్తీ ఏమేరకు జరుగుతోందో ప్రత్యేకించి చెప్పనక్కర్లేదు. ప్రత్యేక బృందం ఏర్పడిన తర్వాత ఇప్పటి వరకు దాదాపు 20 ప్రాంతాల్లో దాడులు చేశారు. వీటిల్లో దాదాపు 18 చోట్ల లోసుగులు గుర్తించారు. 5 చోట్ల దాడులకు సంబంధించి లోపాలను ఎత్తిచూపుతూ ప్రయోగశాలకు నివేదికలు పంపారు. అత్యంత హానికరమైన రసాయనాలు, రంగులు ఆహార పదార్థాల్లో ఉన్నట్లు బయటపడింది. అధికారుల దాడుల పరంపర కొనసాగుతున్నా కల్తీ కేటుగాళ్లు మాత్రం వెనక్కు తగ్గట్లేదు. తాజాగా ఓ హోటల్‌లో అల్లం, వెల్లుల్లి మిశ్రమం పూర్తిగా పాడైన ఘటన వెలుగు చూసింది. అంతకు ముందు ఓ మిఠాయి దుకాణంలో నెల కిందట తయారీ చేసిన వాటికి కొత్తగా తేదీలు వేసి విక్రయిస్తున్న బండారం బయట పడటం ఇందుకు ఉదాహరణలు.

### ఇక్కడ ఏం జరుగుతోంది

జిల్లాలో పేరొందిన హోటళ్లు, రెస్టారెంట్లు సుమారు 50 వరకు ఉన్నాయి. బస్టాండ్లు, రైల్వేస్టేషన్లలో రెండు క్యాంటీన్లు ఉన్నాయి. ప్రతి థియేటర్‌లోను ఓ క్యాంటీన్ విడిగా ఉంది. స్నాక్స్ తయారీ, బేకరీ కేంద్రాలు మరో 30 వరకు ఉంటాయి. వీటిల్లో తయారీ చేసే ఆహార పదార్థాలు, స్నాక్స్ మనకు ఏమాత్రం కనిపించవు. కనీసం ఎవరు తయారు చేస్తున్నారు? వారెలాంటి పరిస్థితుల్లో ఉన్నారు? అనారోగ్య సమస్యలు, వ్యాధులతో ఉన్నవారా? అనే విషయం కూడా తెలియదు. హోటల్‌కు వెళ్లి తినేవాళ్లు, పార్సిళ్లు తీసుకెళ్లే వారు ఆర్డరు ఇచ్చిన వెంటనే క్షణాల్లో పదార్థాలను తెచ్చి ఇస్తున్నారు. ఇంతకు మించి ఎలాంటి సమాచారం ఉండదు. ఇలాంటి వంటశాలల్లో అధికారులు ఆకస్మిక దాడులు చేయాల్సి ఉంది. వంటశాలలో వాడుతున్న నూనెలు, మసాలాలు, పప్పులు, మాంసం, కూరగాయలను పరిశీలిస్తే మరిన్ని ఆసక్తికర విషయాలు వెలుగు చూసే అవకాశం ఉంది.

### థియేటర్లలో మరీ దారుణం

థియేటర్లలో తినుబండారాల విక్రయానికి సంబంధించి ఏమాత్రం పర్యవేక్షణ లేదు. దూర ప్రాంతాల్లో తయారు చేసి ఇక్కడికి తీసుకొస్తున్నారు. తిరిగి చల్లబడిన వాటినే వేడి చేసి ఇవ్వటం, గంటల తరబడిగా తెరిచి ఉండటం షరామామూలు. పైపెచ్చు బయటితో పోలిస్తే ఇక్కడ ధరలు రెండింతలు అదనంగా ఉండటం విచిత్రం. ఇలాంటి చోట్ల ఇప్పటి వరకు అధికారులు కూడా దాడులు జరిపిన దాఖలాలు లేవు.

### నిల్వ చేస్తున్నారు

ఒకసారి వధించిన కోడి లేక మేక మాంసాన్ని కనీసం మూడు గంటల్లోపు వండేయాలి. లేనిపక్షంలో వధించిన గంటలోపు పూర్తిగా ప్యాక్ చేసిన కవర్లో ఉంచి ఫ్రీజర్లో నిల్వ ఉంచాలి. ఇలా నిల్వచేసిన మాంసాన్ని మరో 48 గంటల్లోగా వినియోగించాలి.. కానీ, హోటళ్లు, రెస్టారెంట్లలో ఒకసారి తీసుకున్న కోడి లేక మేక మాంసాన్ని నాలుగైదు రోజుల వరకు విక్రయిస్తుండటం గమనార్హం.



ఏబీసీ రెస్టారెంట్‌లో కవర్ల ప్యాక్ తొలగించి విడిగా ఉంచిన కోడి మాంసం

### అంతా ఫ్రీజర్లలోనే..

చాలా వరకు హోటళ్లలో ఫ్రీజర్లపై ఆధారపడి వ్యాపారం చేస్తున్నారు. ఒకరోజు మిగిలిన శాఖాహారం, మాంసాహారం పదార్థాలు ఫ్రీజర్లో దాచి తిరిగి మరుసటి రోజు వేడి చేసి విక్రయిస్తున్నారు. పలు హోటళ్లలో రోజుల తరబడిగా చికెన్ పదార్థాలు, పిండితో తయారు చేసిన పదార్థాలు ఫ్రీజర్లో నిల్వ ఉంచుతుండటం ఆందోళనకరం.

### ఇవి పాటించాలి

ఏవేని ఆహార పదార్థాలు ఫ్రీజర్లలో ఉంచాల్సి వస్తే కొత్తని ప్రత్యేక పాలిథిన్ కవరులో ప్యాక్ చేయాలి. ఆ పాలిథిన్ కవరు కూడా నిర్ణీత మైక్రాన్ అయి ఉండాలి. ఆ తర్వాతే ఫ్రీజర్‌లో ఉంచాలి. విడిగా ఏ విధమైన ఆహార పదార్థాలు ఉంచరాదు. మాంసం, పన్నీరు విడిగా తెరిచి ఉంచి ఫ్రీజరులో పెట్టరాదు. పిండితో తయారు(కోటింగ్) చేసిన వాటిని ఎట్టి పరిస్థితుల్లో ఫ్రీజర్లో పెట్టరాదు. కూరగాయలు, పండ్లు వారం రోజులకు మించి నిల్వ చేయరాదు. ముక్కలుగా తరిగిన కూరగాయలు, పదార్థాలను పూర్తిగా ప్యాక్‌చేసి ఉంచాలి. ఐస్‌క్రీంలు, మిల్క్‌షేక్ వంటి వాటికి ఎక్కువ చల్లదనం కోసం ఫ్రీజర్ సామర్థ్యాన్ని పెంచుతారు. ఇలాంటి సమయంలో ఐస్‌క్రీంలో మంచు గడ్డ కలువకుండా పూర్తిగా ప్యాక్ చేసి ఉంచాలి. బేకరీల్లో మిగిలిపోయే పిజ్జాలు, ఎగ్‌పఫ్‌లు, క్రీపఫ్‌లు, సమోసాలు ఎట్టి పరిస్థితుల్లో నిల్వ చేయరాదు.

### ఇది అత్యంత ప్రమాదకరం

నూనెలో తయారు చేసిన పదార్థాల(సమోసాలు, ఎగ్,క్రీపఫ్‌లు, ఫాస్ట్‌ఫుడ్, చికెన్ స్నాక్స్)ను ఎట్టి పరిస్థితుల్లో ఫ్రీజర్లో నిల్వ చేయరాదు. నూనెలో తయారు చేసిన వస్తువులు అతి శీతల ప్రదేశాల్లో నిల్వ చేస్తే అందులోని కొవ్వు పదార్థాలు గడ్డగా మారిపోతాయి. వీటిని నేరుగా తీసుకోవడం శరీరానికి అత్యంత హానికరం. అదేవిధంగా బయట ఉంచాల్సి వస్తే మూడు రెండు గంటల్లోగా విక్రయించాలి. లేనిపక్షంలో పారేయాలి.

### ప్రతిదానికి గడువు

మనం తినే ప్రతి పదార్థానికి గడువు తేదీ ఉంటుంది. గడువు తేదీలోగా వాడితేనే ఆ పదార్థం నాణ్యతతో ఉన్నట్లు. అయితే ఉప్పు, పప్పు, మసాలాలకు గడువు తేదీ ఉండవని కొందరు ప్రచారం చేస్తుంటారు. ఇది నిజంకాదని అధికారులు అంటున్నారు. హోటళ్లు, రెస్టారెంట్లు, స్నాక్స్ తయారీ కేంద్రాల్లో అధికారులు తనిఖీ చేసిన సమయంలో పదార్థాలపై తేదీలన్నీ పక్కాగా చూపాల్సి ఉంటుంది.

---

## జలనిధి

**(మొదటి పేజీ తరువాయి)**

గ్రామాల్లో అంతర్గత పైపులైన్లు ఏర్పాటు చేసి ఇంటింటికీ కుళాయి కనెక్షను ఇస్తే నీరు ప్రజలకు అందుతుంది. కీలకమైన అంతర్గత పనులకు సంబంధించి నిధుల కొరత కారణంగా కామారెడ్డి జిల్లా పరిధిలో 12, నిజామాబాద్ 7, మెదక్ జిల్లాలో ఒక మండలంలో గత ఎనిమిది నెలలుగా పనులు మొదలు పెట్టలేని పరిస్థితి నెలకొంది.



## 'వడ్డి'ంపు మరిచారు

**(మొదటి పేజీ తరువాయి)** రాయితీ అందకపోవడంతో మహిళలు నిరాశకు గురవుతున్నారు. తీసుకున్న అప్పునకు వడ్డీరాయితీ విడుదల చేయకపోవడంతో వడ్డీతో సహా కిస్తులు చెల్లిస్తున్నారు.

స్వయం సహాయక సంఘాలకు రుణాలు మంజూరు చేసేందుకు లక్ష్యాలు విధిస్తున్న ప్రభుత్వ యంత్రాంగం ఎప్పటికప్పుడు వడ్డీ రాయితీ అందించకపోవడంతో లబ్ధిదారులు ఆవేదన చెందుతున్నారు. స్త్రీనిధి రుణాలకు ఏడాదిన్నరగా, బ్యాంకు లింకేజీ రుణాలకు రెండున్నరేళ్లుగా రాయితీ అందలేదు. ఈ రెండింటికి కలిపి జిల్లాలో రూ.50కోట్లకు పైగా వడ్డీ రాయితీ నిధులు అందాల్సి ఉంది.

### స్త్రీనిధి బకాయిలు రూ. 12.63 కోట్లు

జిల్లాలోని స్త్రీనిధి సహకార బ్యాంకు ద్వారా 2016-17 సంవత్సరంలో 12,959 సంఘాల పరిధిలోని 51,836 మంది సభ్యులు రూ.63.92 కోట్లు రుణాలుగా తీసుకొన్నారు. ఇందుకు గాను ప్రతినెలా రూ.13.5 శాతం వడ్డీ చొప్పున నెలకు రూ.70.21 లక్షలు చెల్లిస్తున్నారు.

ఫిబ్రవరి 2016 నుంచి ఇప్పటికి 18 నెలలకు గాను రూ.12.63 కోట్ల వడ్డీ ప్రభుత్వం చెల్లించాల్సి ఉంది. గతేడాది కేవలం జనవరి నెలకు సంబంధించినవి మాత్రమే విడుదల చేయగా ఆ తరువాత అతీగతీ లేదు. ప్రభుత్వం నుంచి వడ్డీ చెల్లించకపోవడంతో తీసుకొన్న రుణానికి ప్రతి నెలా రూ.13.5 శాతం చొప్పున వడ్డీతో కలిపి చెల్లిస్తున్నామని సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### మార్చినాటికే రూ. 24.42 కోట్ల వడ్డీరాయితీ

బ్యాంకు లింకేజీ రుణాలకు సంబంధించిన వడ్డీ రాయితీ 2015 జనవరి వరకు మాత్రమే అందింది. 2015 ఫిబ్రవరి నుంచి రావాల్సి ఉంది. ఈ ఏడాది మార్చినాటికే బ్యాంకు లింకేజీ రుణాలకు సంబంధించిన మొత్తం రూ.24.42 కోట్లు రావాల్సి ఉంది. మార్చి నుంచి ఇప్పటి వరకు మరో 20 కోట్లు రావాల్సి ఉంటుందని అంచనా. 2015 సెప్టెంబరు వరకు ఎస్సీ, ఎస్టీలు, వికలాంగ సంఘాలకు వడ్డీ రాయితీ అందింది. అప్పటి నుంచి తిరిగి అందలేదు. ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లాలోని 630 స్వయం సహాయక మహిళా సంఘాలు రూ.14.34కోట్లు అప్పుగా తీసుకొన్నాయి. ప్రభుత్వం విడుదల చేయగానే నేరుగా సంఘాల ఖాతాల్లో జమ అయ్యేలా ప్రతి నెలా ఎప్పటికప్పుడు వడ్డీరాయితీ లెక్కలు వేసి అంతర్జాలం ద్వారా జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ యంత్రాంగం వెబ్‌సైట్లో నిక్షిప్తం చేస్తోంది. ప్రభుత్వం వడ్డీ రాయితీ ఇవ్వకపోవడంతో తీసుకొన్న అప్పునకు వడ్డీతో కలిపి సభ్యులు నెల నెలా కిస్తులు చెల్లిస్తున్నారు.

### కేంద్రం వాటా చెల్లిస్తున్నా...

స్వయం సహాయక సంఘాలు తీసుకొనే రుణాలకు, బ్యాంకులు తీసుకొనే మొత్తాన్ని అనుసరించి వడ్డీ వసూలు చేస్తున్నాయి. రూ.3 లక్షల వరకు 7 శాతం, ఆపై నుంచి రూ.5 లక్షల వరకు 12 శాతం వడ్డీ వసూలు చేస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ జీవనోపాదుల కల్పన కార్యక్రమం (ఎన్ఆర్ఎల్ఎం) ద్వారా 4శాతం వడ్డీ చెల్లిస్తోంది. మిగతా మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తోంది. కేంద్రం చెల్లించే 4శాతం వడ్డీని 2017 జూన్ వరకు చెల్లించింది. ఎన్ఆర్ఎల్ఎం ద్వారా కేవలం బ్యాంకు లింకేజీ రుణాలకు మాత్రమే వడ్డీని కేంద్రం చెల్లిస్తుంది. స్త్రీనిధి రుణాలకు నయాపైసా ఇవ్వదు. ఈ వడ్డీని మొత్తం రాష్ట్ర ప్రభుత్వమే భరించాల్సి ఉంటుంది. అయితే బ్యాంకు లింకేజీ ద్వారా తీసుకొన్న రుణాలకు కేంద్రం ఇస్తున్న నాలుగు శాతం పోగా, మిగిలిన వడ్డీని సంఘాలు చెల్లిస్తున్నాయి. స్త్రీనిధి రుణాలు తీసుకొన్నవారు మాత్రం ప్రతినెలా పూర్తి వడ్డీని చెల్లిస్తున్నారు.

### రుణాలు తీసుకోవాలంటే భయమేస్తోంది

వడ్డీ ప్రభుత్వమే భరిస్తుందనే ఆశతో రుణాలు తీసుకొన్నాం. ప్రతినెలా బ్యాంకులకు డబ్బు చెల్లిస్తున్నాం. వడ్డీ ఖాతాల్లో జమ కావడంలేదు. వడ్డీ డబ్బులు చెల్లించలేక అప్పుల పాలవుతున్నాం. రెండున్నర సంవత్సరాల నుంచి వడ్డీ డబ్బులు రావడం లేదు. ఇప్పటికైనా వడ్డీ రాయితీ డబ్బులు వచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. **- చంద్రకళ, తేక్రియాల్**

### బంగారం ధరలు

బంగారం 10 గ్రా (24 క్యారెట్స్) రూ. 30,100/-
వెండి (కిలో) రూ. 41,500/-
**- న్యూస్‌టుడే, కామారెడ్డి పట్టణం**

### చికెన్ ధరలు

| | |
|---|---|
| బర్డ్ లైవ్ | : రూ.104 కిలో |
| విత్ స్కిన్ | : రూ.140 |
| స్కిన్‌లెస్ | : రూ.175 |

- న్యూస్‌టుడే, కామారెడ్డి పట్టణం

### ఈనాడు సినిమాలు

ప్రియా 35 - ఫిదా
11:10, 2:10, 6:10, 9:10

ప్రియా 70 ఎంఎం - అర్జున్‌రెడ్డి
11:10, 2:10, 6:10, 9:10

దర్శన్ - జయ జానకి నాయక
(11:10, 2:10, 6:10, 9:10)

శాంతి - వివేకం
(11:10, 2:10, 6:10, రాత్రి 9:10)

**- న్యూస్‌టుడే, కామారెడ్డి పట్టణం**




యాంత్రీకరణకు 50 శాతం రాయితీ ఇవ్వాలి. అయితే లబ్ధిదారుల్లో దాదాపు అందరూ ట్రాక్టర్ల వైపే మొగ్గు చూపుతున్నారు. ఒక్కో వాహనం ధర ఒక్కో రకంగా ఉంటుంది. దీంతో గరిష్ఠంగా రూ.4 లక్షల వరకు రాయితీ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈసారి జీఎస్టీ ప్రభావంతో అది రూ.3.50 లక్షలకు గరిష్ఠ రాయితీగా నిర్ణయించే అవకాశాలు కనిపిస్తున్నాయి. దేనికి ఎంత వెచ్చించాలనేది సర్కారు ముందే నిర్ణయిస్తుంది. అలాగే ఈసారి కూడా అన్ని పరికరాల ధరలను ఖరారు చేసింది. కానీ యంత్రాలకు సంబంధించి ఎంత రాయితీ ఇవ్వాలనే దానిపై సందిగ్ధంలో పడింది. ఈసారి కూడా నిధులొచ్చి నాలుగు నెలలవుతుంది. ఇప్పటికే దరఖాస్తులు వెల్లువెత్తాయి. లబ్ధిదారుల జాబితా సిద్ధమైంది. కానీ యూనిట్లు మంజూరుకు మాత్రం మోక్షం కలగలేదు. ఖరీఫ్ సీజన్ పూర్తవుతున్నా యంత్రలక్ష్మి మాత్రం కరుణించడం లేదు.

# కరుణించని యంత్రలక్ష్మి

న్యూస్‌టుడే, నిజామాబాద్ వ్యవసాయం

**నిధులొచ్చి నాలుగు నెలలు**

**పరికరాలు, యంత్రాలకు ఎదురుచూపులు**

2017-18 సంవత్సరానికి సంబంధించి రాష్ట్ర సాధారణ నిధుల(ఎస్ఎస్‌సీ) నుంచి జిల్లాకు రూ. 8.71 కోట్లు వచ్చాయి. వీటిని యాంత్రీకరణకు ఉపయోగించవలసి ఉంది. ఈ పాటికే 215 మంది దరఖాస్తులకు ఆమోదం తెలిపారు. సంబంధిత దస్త్రం కూడా ప్రభుత్వామోదం పొందింది. యూనిట్లు మంజూరు చేయడమే ఆలస్యం. కానీ మూడు నెలలు గడిచినప్పటికీ ఇంకా యంత్ర పరికరాలు లబ్ధిదారులకు చేరలేదు. ఖరీఫ్ సీజన్ ముగిసి మరో నెల రోజుల్లో రబీ సీజన్ రానుంది. కనీసం ఆ పంట వరకైన యంత్రలక్ష్మిని చేతికందించాలని దరఖాస్తుదారులు కోరుతున్నారు. ఇటీవల జీఎస్టీలో వ్యవసాయ యాంత్రీకరణలో ప్రధానంగా వినియోగించే ట్రాక్టర్, దాని పరికరాలకు భారీగా పన్నులు పెంచారని దీనిపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం దృష్టికి తీసుకెళ్లినట్లు అధికార వర్గాలు వెల్లడిస్తున్నాయి. జీఎస్టీ భారాన్ని కేంద్రం తగ్గించే యోచనలో ఉన్నందున రాయితీ ధరల నిర్ణయం ఆలస్యమవుతుందని తెలుస్తోంది.

## గతేడాది చివరి నిమిషం వరకు..

2016-17 సంవత్సరానికి సంబంధించిన యంత్రలక్ష్మి నిధులను చివరి ఘట్టంలో వినియోగించారు. కమిషనరేట్ నుంచి నేరుగా వచ్చిన లబ్ధిదారుల జాబితాకు అనుగుణంగానే పంపిణీ ప్రక్రియ చేపట్టారు. మార్చి నెల దాటితే నిధులు తిరిగి వెళ్తాయనే భావనతో అగమేఘాల మీద ఖర్చు చేశారు.



గతేడాది యంత్రలక్ష్మి కింద పంపిణీ చేసిన ట్రాక్టర్లు

అప్పుడు మంజూరైన యూనిట్లకు మార్చి 31 రాత్రి 11.30 గంటల వరకు కూడా ప్రోసీడింగ్ పత్రాలు అందజేసినట్లు సమాచారం. మళ్లీ కేంద్ర ప్రభుత్వం ద్వారా అందే కృషి వికాస్ యోజన కింద కూడా గతేడాది పూర్తి స్థాయి నిధులను కూడా సకాలంలో ఖర్చు చేయలేకపోయారు. మళ్లీ తాజాగా ఈ నెలలోనే 16 మందికి యంత్రలక్ష్మి కింద రూ.64 లక్షల నిధులను వినియోగించారు. అయితే లబ్ధిదారులకు మాత్రం రాయితీ గరిష్ఠంగా రూ.4 లక్షల వరకు రావడం గమనార్హం. ఈ ఏడాది నుంచి మాత్రం రూ.50 వేల రాయితీని కుదిస్తున్నట్లు సమాచారం..

## సేవా కేంద్రం ఏర్పాటయ్యేనా?

ప్రభుత్వం రైతులకు ఇచ్చే రాయితీ యాంత్రీకరణలో ఒక్కో పంట వారీగా 'యంత్రాల సేవా కేంద్రం (సీహెచ్‌సీ) ఏర్పాటు చేయాలని ఆదేశించింది. ఆగ్రోస్ ద్వారా వ్యవసాయ శాఖ దీనికి శ్రీకారం చుట్టనుంది. అందులో భాగంగా మొక్కజొన్న, వేరుశనగ, పత్తి, సోయాబీన్, వరి నూర్పిడి యంత్రాలను ఈ సేవా కేంద్రాలకే అప్పజెప్పాలని భావిస్తున్నారు. చెరకు సాగుకు ఉపయోగించే యంత్రాలపై 75 శాతం రాయితీ ఉండేది. దానిని ఇప్పుడు 50 శాతానికి కుదించారు. దీని పంపిణీ బాధ్యతను చక్కెర శాఖ నుంచి వ్యవసాయశాఖకు మార్చారు. ఏఏ యంత్రానికి ఎంత గరిష్ఠ రాయితీ ఇవ్వాలనేది ఖరారైంది. మొక్కజొన్న యంత్రానికి రూ. 15 లక్షలు, వేరుశనగ యంత్రానికి రూ.7.50 లక్షలు, పత్తి యంత్రాలకు రూ. 5 లక్షలు, సోయాబీన్ పంట యంత్రాలకు రూ. 15 లక్షలు, వరి నూర్పిడి యంత్రానికి రూ. 12.50 లక్షల వరకు రాయితీ ఇచ్చేలా నిర్ణయం తీసుకుంది. ఒక్క యంత్రలక్ష్మి పథకంలో ఇచ్చే ట్రాక్టర్ల విషయంలోనే ఇంకా సందిగ్ధత నెలకొంది.

## త్వరలో మంజూరు చేస్తాం

**- వాజిద్‌హుస్సేన్, జిల్లా వ్యవసాయాధికారి, నిజామాబాద్**

రాష్ట్ర సాధారణ నిధులను ఖర్చు చేయడంలో ప్రభుత్వ నిర్ణయం ఆధారపడి ఉంటుంది. ప్రస్తుతానికి ట్రాక్టర్ల రాయితీ కింద గరిష్ఠంగా ఎంత ఇవ్వాలనే దానిపై ఆదేశాలు రాలేదు. త్వరలో దీనిపై ప్రభుత్వం తేల్చనుంది. అది వెల్లడి కాగానే ఉన్నతాధికారుల ఆమోదం ఉన్న జాబితాలో గల అర్హులకు యంత్రాలను అందజేస్తాం.





బస్సు పాసు కోసం గంటల తరబడి వరుసలో నిల్చున్న విద్యార్థులు

# బస్సు పాసు.. ఒక ప్రహసనం

క్లిక్... క్లిక్

**బ**స్సు పాసు నవీకరణ కోసం కళాశాలల విద్యార్థులకు ప్రతినెలా ఒక యజ్ఞంలా మారింది. పాసు కోసం గంటల తరబడి వరుసలో నిలబడాలి. ఇంత కష్టపడి పాసు తీసుకొని ఒక్క రోజు కూడా బస్సులో కూర్చుండి పోయింది లేదు. నిలబడో.. లేక టాప్ పైనో కూర్చుండి ప్రమాదకరంగా వెళ్తున్నారు. అందుకే ప్రతి నెలా బస్సు పాసుల రెన్యూవల్‌కు తమతమ కళాశాలల్లోనే సదుపాయన్ని కల్పించాలని విద్యార్థులు కోరుతున్నారు. – కామారెడ్డి




బస్సు టాప్‌పై కూర్చొని వెళ్తున్న విద్యార్థులు

# నాణ్యమైన విద్యనిస్తే ఎక్కడికైనా వస్తారు

**బోధన్ పట్టణం, న్యూస్‌టుడే:** నాణ్యమైన విద్యనందిస్తే చెట్టుకిందైనా చదువుకోవడానికి సిద్ధంగా ఉంటారని ఇంటర్ విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకురాలు సుహాసిని అన్నారు. బోధన్‌లోని మధుమలాంచ జూనియర్ కళాశాలను ఆమె సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె బోధనా సిబ్బందితో మాట్లాడారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచుకోవాల్సిన అవసరముందన్నారు. విద్యార్థులు తమ కళాశాలల్లో చేరాలంటే వారు ఆశించిన ఫలితాలను చూపించాల్సిన బాధ్యత బోధనా సిబ్బందిపై ఉందని స్పష్టం చేశారు. తమ కళాశాలల్లో చేరాలని కోరడానికి సాధించిన విజయాలను చూపించే స్థాయిలో ఉండాలన్నారు. కళాశాల నడవడానికి అవసరమైన విద్యార్థుల సంఖ్యను ఏర్పాటు చేసుకుంటే చాలనుకునే ధోరణి సరికాదన్నారు. విద్యార్థుల సంఖ్యను పెంచడంతోపాటు వారికి నాణ్యమైన బోధనందించి వారి అభ్యున్నతికి తోడ్పడాలని సూచించారు. గతంలో తాను ప్రిన్సిపల్‌గా పని చేసిన చోట కళాశాలల్లో సాధించిన ఫలితాల అనుభవపూర్వకంగా చెప్పగలుగుతున్నానని పేర్కొన్నారు. మధుమలాంచ కళాశాల పూర్వ విద్యార్థిగా ప్రస్తుత పరిస్థితిని చూసిన ఆమె విస్మయం వ్యక్తం చేశారు. మున్సిపల్ వ్యాపార సముదాయంలో కొనసాగుతున్న కళాశాలలో పైకప్పు నీరు కారడాన్ని పరిశీలించారు. జిల్లా ఇంటర్ విద్యాధికారి ఒడ్డెన్న నివేదిక ఆధారంగా కళాశాల పరిస్థితిని చూసిన ఆమె విద్యార్థుల భద్రత దృష్ట్యా తక్షణమే ప్రత్యామ్నాయ భవనంలోకి మారడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆమె వెంట ప్రిన్సిపల్ లత, అధ్యాపకులు ఉన్నారు. అనంతరం శక్కర్‌నగర్ మధుమలాంచ పాఠశాల భవనాన్ని పరిశీలించారు.



మధుమలాంచ జూనియర్ కళాశాలను పరిశీలిస్తున్న ప్రాంతీయ సంచాలకురాలు (మధ్యలో ఉన్న వ్యక్తి)

# నష్టపరిహారం కోసం తెదేపా డిమాండు

**నాగిరెడ్డిపేట, న్యూస్‌టుడే:** మంజీర వాగు ముంపుతో గత యేడు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించే వరకు అఖిలపక్షం నాయకులు, రైతులతో కలిసి తెదేపా పోరాడుతుందని తెదేపా జిల్లా అధ్యక్షుడు సుభాష్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయం ముందు అఖిల పక్షం నాయకులతో కలిసి ఆపార్టీ సోమవారం ధర్నా చేపట్టింది. ఈ సందర్భంగా ఆయన రైతుల నుద్దేశించి మాట్లాడారు. గత యేడాది సెప్టెంబర్‌లో చేతికి వచ్చిన పంట మంజీర ముంపులో మునిగిపోయి వారు తీవ్రంగా నష్టపోయారన్నారు. మంజీర పరీవాహక ప్రాంతంలోని 11 గ్రామాల పరిధిలో 2500 ఎకరాలకు నష్టం జరగగా అధికారులు పర్యటించి నిర్ధారించడం జరిగిందన్నారు. రూ.1.19 కోట్ల నష్టం వాటిల్లినట్లు ప్రతిపాదనలు తయారు చేశారన్నారు. 11నెలలు గడుస్తున్నా ఇప్పటికి అందించలేదన్నారు. రైతుల ప్రభుత్వం అని చెబుతున్నా వారి బాధలను పట్టించుకోవడం లేదన్నారు. రైతులకు ఎకరానికి రూ.28 వేల పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. మండల రైతు నాయకుడు నర్సింహారెడ్డి కూడా మాట్లాడారు. అనంతరం రహదారిపైకి చేరుకొని రాస్తారోకో చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోలీసులు వచ్చి రాస్తారోకోకు అనుమతులు లేనందున చేపట్టవద్దని వారించారు. తహసీల్దారు, వ్యవసాయ శాఖ అధికారులు వచ్చి హామీ ఇస్తే ఇక్కడి నుంచి లేస్తామని చెప్పడంతో పోలీసులు వారికి సమాచారం ఇవ్వడంతో.. తహసీల్దారు మంత్రునాయక్ అక్కడికి చేరుకోవడంతో ఆయనకు వినతి పత్రం అందించారు. రైతులకు పరిహారం వెంటనే అందించాలన్నారు. లేని పక్షంలో ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మనోహర్ రెడ్డి, తెదేపా నియోజకవర్గ నాయకులు రాజ్‌దాస్, జలంధర్‌రెడ్డి, చిరంజీవులు, జనార్ధన్, మండల తెదేపా అధ్యక్షుడు ధనుంజయ్, కాంగ్రెసు పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.



అఖిల పక్షం నాయకులతో కలిసి ధర్నా చేస్తున్న దృశ్యం

# కామారెడ్డి

## ముగ్గురిపై కేసులు

**మాచారెడ్డి, న్యూస్‌టుడే:** మాచారెడ్డి మండలంలో మూడు రోజుల్లో ముగ్గురిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయి. ఎస్సై నరేష్ ఆధ్వర్యంలోని పోలీసులు నిత్యం వాహన ఛోదకులకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తూ. . మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారిపై కేసులు నమోదు చేస్తున్నారు. మండలంలో ఈ నెల 26న ఇద్దరిపై, సోమవారం రాత్రి ఒకరిపై కేసులు చేశారు.

## ఏర్పాట్లను పరిశీలించిన ప్రభుత్వవిప్

**కామారెడ్డి గ్రామీణం, న్యూస్‌టుడే:** కామారెడ్డి మండల పరిషత్ నూతన భవన ప్రారంభోత్సవ ఏర్పాట్లను ప్రభుత్వవిప్ గంపగోవర్ధన్ సోమవారం పరిశీలించారు. మండల పరిషత్ ఆవరణలోని వేదికను పరిశీలించారు. మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తెరాస మండలాధ్యక్షుడు ఆంజనేయులు, ఆత్మకమిటీ ఛైర్మన్ బల్వంత్‌రావు, రాంరెడ్డి, లక్ష్మీపతియాదవ్ తదితరులున్నారు.

## మొక్కలను సంరక్షించాలి



ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటుతున్న ఎంపీపీ సుదర్శన్

**భిక్కనూరు, న్యూస్‌టుడే:** ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా మొక్కలను నాటి సంరక్షించాలని ఎంపీపీ సుదర్శన్ పేర్కొన్నారు. సోమవారం ఆయన మండలపరిషత్ కార్యాలయం ఆవరణలో హరితహారంలో భాగంగా మొక్కలు నాటి మాట్లాడారు. తెరాస ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలుచేస్తున్న హరితహారం మూడో విడతలో 70 శాతం వరకు మొక్కలు నాటినట్లు పేర్కొన్నారు. వర్షాకాలం ఆరంభంలో నాటిన మొక్కలు ఎక్కడైన విరిగిపోయినా, ఎండి పోయిన వాటి స్థానంలో కొత్త మొక్కలను నాటిస్తామన్నారు. ఒక్కోవ్యక్తి కనీసం 5 మొక్కలు నాటి పోషించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాజయ్య, ఎంపీడీవో గోపాల్‌రావు, సర్పంచులు శ్రీశైలం, చంద్రం, ఈవోఆర్డీ అనంతరావు, గంగమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## 89వ రోజుకు రిలే దీక్షలు



రిలే దీక్షలలో కూర్చున్న ప్రతినిధులు

**దోమకొండ, న్యూస్‌టుడే:** దోమకొండకు డిగ్రీ కళాశాల మంజూరీ చేయాలని కోరుతూ... డిగ్రీ కళాశాల సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే దీక్షలు సోమవారం నాటికి 89వ రోజుకు చేరుకున్నాయి. రిలే దీక్షలో చింతల సజ్జన్, నాయిని కాశిరెడ్డి, వడ్ల రాజేశ్, మామిడి నర్సయ్య కూర్చున్నారు. వారికి వివిధ సంఘాల వారు, రాజకీయ పార్టీల వారు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ప్రతినిధులు బుర్రి రవికుమార్, మన్నె శ్యాంరెడ్డి, చింతల రాజేశ్, బండి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## డీజేలకు అనుమతి ఇవ్వాలని వినతి

**బీబీపేట(దోమకొండ), న్యూస్‌టుడే:** బీబీపేటలో వినాయకుల నవరాత్రులు, నిమజ్జనాల సందర్భంగా డీజేలకు, విద్యుత్తు సరఫరాకు అనుమతులు ఇవ్వాలని విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దారు బాబా షరీఫొద్దీన్‌కు వినతి పత్రం అందజేశారు. వివిధ అనుమతుల పేరిట చలానాలు, జరిమానాల పేరిట మండపాల నిర్వాహకులను ఇబ్బందులకు గురిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రతినిధులు దుంపల నర్సింలు, రంజిత్‌గౌడ్, ఉప్పల సాయినాథ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దారుకు వినతి పత్రం ఇస్తున్న వీహెచ్‌పీ ప్రతినిధులు

# పండగల వేళ నరకమే

**వాహనాలు నడపడం, నిలపడం రెండూ సమస్యే**
**తాఖీదులు జారీ చేసినా మారని తీరు**
**పక్కా ప్రణాళిక అమలు చేస్తేనే మార్పు**



పండగ వేళ పట్టణంలో రద్దీ (పాత చిత్రం)

**కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే:** జిల్లా కేంద్రంగా మారిన కామారెడ్డిలో వాహనాలను నడపడం, నిలపడం సమస్యగా మారింది. పార్కింగ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది. ప్రధాన మార్గాల్లో బ్యాంకులు, ఆస్పత్రులు ఉండటంతో వినియోగదారులు రోడ్లపైనే వాహనాలు నిలుపుతున్నారు. ప్రణాళిక లోపం.. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ కొరవడడం, తగిన చర్యలకు మీనమేషాలు లెక్కించడం వెరసి వాహనాల పార్కింగ్ సమస్య నానాటికి జఠిలమవుతోంది. కామారెడ్డిలో వాహనాలు నిలపాలంటేనే సమస్యగా మారింది. పట్టణంలో ప్రత్యేక పార్కింగ్ జోన్లు లేకపోవడంతో రోడ్లపై ఇష్టారాజ్యంగా వాహనాలను నిలుపుతున్నారు. నిత్యం పట్టణానికి ఆయా ప్రాంతాల నుంచి తరలివస్తుండడంతో ట్రాఫిక్ కష్టాలకు తోడు వాహనాల పార్కింగ్ చిక్కులు తెచ్చిపెడుతోంది. ప్రస్తుతం పండగల సీజన్ కావడంతో రద్దీ ఎక్కువగా ఉంటోంది. వినాయక, దుర్గాదేవి, దసరా ఉత్సవాల సందర్భంగా పార్కింగ్ కష్టాలు తీవ్రమవుతున్నాయి. మున్సిపల్, పోలీసు, రెవెన్యూ శాఖల సమన్వయ లోపం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది.

### సమస్యాత్మక ప్రాంతాలు ఇవే..

సిరిసిల్ల రోడ్డు, జేపీఎన్ రోడ్డు, సుభాశ్ రోడ్డు, తిలక్ రోడ్డు, డెయిలీమార్కెట్, ఇందిరాచౌక్, పాతబస్టాండు, నిజాంసాగర్ చౌరస్తా, కొత్తబస్టాండు, ప్రియాథియేటర్‌రోడ్డు తదితర ప్రధాన వాణిజ్య ప్రాంతాల్లో సమస్య తీవ్రంగా ఉంది. రోడ్ల మీదే అస్తవ్యస్తంగా వాహనాలు పార్కింగ్ చేస్తున్నారు. సిరిసిల్లరోడ్డులో రెండు ప్రధాన బ్యాంకులుండడంతో రోడ్డుపై భారీ సంఖ్యలో వాహనాలు నిలుపుతున్నారు. పోలీసులు వాహనాలను కిందపడేయడం, ప్లగ్‌లను ఎత్తుకెళ్తున్నారు తప్ప సమస్య పరిష్కారానికి చొరవ చూపడం లేదు.

### ప్రధాన ప్రాంతాల్లోనే బ్యాంకులు, ఆస్పత్రులు

జిల్లా కేంద్రంలో ప్రధాన ప్రాంతాలతో పాటు రద్దీ మార్గాల్లో ఏర్పాటు చేసిన బ్యాంకులు, ఆస్పత్రులు, కల్యాణ వేదికలు, దుకాణ సముదాయాలపై గతంలో చర్యలకు హడావుడి చేశారు. పట్టణ ప్రణాళిక విభాగం క్షేత్రస్థాయిలో శుభకార్యాల భవనాలకు నోటీసులు జారీ చేసింది. పురపాలక శాఖ చర్యలకు ఆదేశించడంతో అధికారులు రంగంలోకి దిగినా మిగతా బ్యాంకులు, ఆస్పత్రులు, పాఠశాలలు, దుకాణాల ప్రాంతాల్లో చర్యలు గగనమయ్యాయి. రోడ్లపైనే అస్తవ్యస్త వాహనాల పార్కింగ్‌తో తీవ్ర ఇక్కట్లు తప్పడం లేదు. పట్టణ ప్రణాళిక విభాగం కొరడా ఝులిపించినా ఆ తర్వాత తోక ముడిచింది. నిత్యం రాకపోకలతో రద్దీగా ఉండే కామారెడ్డి జిల్లా కేంద్రంలో వాహనాలను నిలపడం, నడపడం సమస్యగా మారింది. జేపీఎన్‌రోడ్డు, సిరిసిల్లరోడ్డు, డెయిలీమార్కెట్ ప్రాంతాల్లో రోడ్లపైనే పట్టపగలు భారీ వాహనాలు లోడింగ్, అన్‌లోడింగ్ చేస్తున్నారు. ఇక జాతీయ రహదారి, నిజాంసాగర్ రోడ్డు, కొత్తబస్టాండు, ఇందిరాచౌక్ ప్రాంతాల్లో సమస్య తీవ్రంగా ఉంది. పార్కింగ్ జోన్ల ఏర్పాటు కలగానే మిగిలింది. తిలక్‌రోడ్డులో బల్దియా స్థలంలో వాణిజ్య భవన నిర్మాణ సముదాయం నిర్మించి కింద పార్కింగ్ జోన్



ఎస్‌బీహెచ్ బ్యాంకు ఎదుట రోడ్డుపై అస్తవ్యస్తంగా వాహనాల పార్కింగ్

ఏర్పాటు చేస్తామన్నా అతీగతీ లేదు. దస్త్రాన్ని పురపాలక శాఖకు పంపినా ప్రక్రియ వేగవంతం కావడం లేదు.

### ఇలా చేస్తే సమస్యకు పరిష్కారం

పట్టణంలో ప్రధాన వాణిజ్య ప్రాంతాల్లో ప్రత్యేక పార్కింగ్ జోన్ల వ్యవస్థను ఏర్పాటు చేయాలి.

రద్దీ ప్రాంతాల్లో మధ్యాహ్నం వేళలో భారీ వాహనాలను అనుమతించొద్దు.

తిలక్‌రోడ్డు ప్రాంతంలో ప్రధాన వాణిజ్య ప్రాంతాలున్నాయి. ఇక్కడ బల్దియా స్థలంలో వాణిజ్య దుకాణ సముదాయంతో పాటు పార్కింగ్ జోన్ ఏర్పాటు చేయాలి.

తద్వారా వాహనాల పార్కింగ్‌కు నిర్ణీత రుసుం వసూలు చేస్తే బల్దియాకు ఆదాయం సమకూరనుంది.

గోదాంరోడ్డులో ఆస్పత్రులు ఎక్కువగా ఉన్నాయి. దీనికి తోడు సిరిసిల్లరోడ్డులో పలు బ్యాంకులున్నాయి. ఇక్కడ రద్దీ తీవ్రంగా ఉంటుంది.

గోదాంరోడ్డులో పాత గిడ్డంగులను తొలగించి పార్కింగ్‌కు కేటాయిస్తే బాగుంటుందని పట్టణవాసులు కోరుతున్నారు.

### ప్రణాళిక అమలుకు చర్యలు



**- శ్రీను, ఇన్‌ఛార్జి కమిషనర్, కామారెడ్డి పురపాలక సంఘం**

జిల్లా కేంద్రంలో రద్దీగా ఉండే రోడ్లలో పార్కింగ్ జోన్ల ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటాం. గతంలో శుభకార్యాల భవనాలపై చర్యలు చేపట్టాం. బ్యాంకులు, ఆస్పత్రులు, ఇతర వాణిజ్య సముదాయాల వద్ద పార్కింగ్ వ్యవస్థ ఏర్పాటుచేసుకోవాలి. త్వరలో ఈ విషయమై సమావేశం ఏర్పాటుచేస్తాం.

## భాజపా అధికారంలోకి వచ్చే వరకు విశ్రమించొద్దు

**జంగంపల్లి(భిక్కనూరు), న్యూస్‌టుడే:** రాష్ట్రంలో భాజపా అధికారంలోకి వచ్చే వరకు కార్యకర్తలు విశ్రమించొద్దని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఇట్టం సిద్ధిరాములు సూచించారు. సోమవారం మండలంలోని జంగంపల్లిలో నిర్వహించిన భాజపా శక్తికమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో అనేక సంక్షేమపథకాలు అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న పథకాలకు కూడా కేంద్రమే నిధులు వెచ్చిస్తోందని గుర్తు చేశారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో భాజపాను అధికారంలోకి తీసుకురావడానికి కార్యకర్తలు మరింత కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు సింగం శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షుడు బాల్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి పుల్లూరి నర్సింలు, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్, మండల అధ్యక్షుడు ప్రవీణ్‌గౌడ్, తిర్మల్‌రెడ్డి పాల్గొన్నారు.



జంగంపల్లిలో మాట్లాడుతున్న భాజపా కార్యవర్గ సభ్యుడు సిద్ధిరాములు

## అమరుల ఆశయ సాధనకు కృషి

**కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే:** అమరుల ఆశయ సాధనకు కృషి చేయాలని ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి రాజలింగం అన్నారు. సోమవారం జిల్లాకేంద్రంలో అమరవీరుల ఘాట్ వద్ద పార్టీ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత తెదేపా సర్కారు ప్రపంచ బ్యాంకుకు విద్యుత్తు సంస్థను తాకట్టుపెట్టిందని ఆరోపించారు. విచ్చలవిడిగా ధరలు పెంచడంతో సామాన్యుడు బతికే పరిస్థితి లేకుండా పోయిందని, నాటి ఘటనలో ముగ్గురు వామపక్ష నాయకులు ప్రాణాలు కోల్పోయారన్నారు. ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. ప్రభుత్వం అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజయ్య, తిరుపతి, రాజు, బాలరాజు, బాలయ్య, మల్లేషం, బాలు పాల్గొన్నారు.



అమరులకు నివాళులర్పిస్తున్న ఎంసీపీఐ(యూ) ప్రతినిధులు

## ఏకలవ్య ఎరుకల మండల సంఘం ఏర్పాటు

**దోమకొండ:** దోమకొండ మండల ఏకలవ్య ఎరుకల మండల సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కుర్ర శంకర్(దోమకొండ), ఉపాధ్యక్షుడిగా కుర్ర ఎల్లయ్య(ముత్యంపేట), కోశాధికారిగా అంజయ్య (ముత్యంపేట), కార్యదర్శిగా రాములు (గొట్టిముక్కల), సలహాదారులుగా వెంకటి, బక్కయ్యలను ఎన్నుకున్నారు.

## తెదేపా గెలుపు హర్షణీయం

**దోమకొండ, న్యూస్‌టుడే:** నంద్యాల అసెంబ్లీ ఉప ఎన్నికల్లో తెదేపా గెలుపు హర్షణీయమని దోమకొండ మండల తెదేపా నాయకులు పేర్కొన్నారు. సోమవారం దోమకొండలో ఆ పార్టీ జిల్లా నాయకుడు పల్లె రామస్వామిగౌడ్, మండలాధ్యక్షుడు మన్నె శ్యాంరెడ్డి, దోమకొండ గ్రామ అధ్యక్షుడు సైద్ విలేకరులతో మాట్లాడారు. తమ పార్టీ తెలంగాణలోనూ పూర్వ వైభవం పొందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు ఎండీ యూసుఫ్, సందెల రాజు, జిలుకరి రాజశేఖర్ పాల్గొన్నారు.

## 4వ రోజు మండపాలు కిటకిట

**కామారెడ్డి పట్టణం:** వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 4వ రోజు సోమవారం మండపాల వద్ద రద్దీ పెరిగింది. వర్షం లేకపోవడంతో గణేశ్ మండపాలను దర్శించుకోవడానికి భక్తులు తరలివచ్చారు. ప్రధాన ప్రాంతాలైన ఇందిరాచౌక్, సిరిసిల్లరోడ్డు, గాంధీగంజ్, తిలక్‌రోడ్డు, జేపీఎన్ రోడ్డు, రైల్వేస్టేషన్ ప్రాంతాల్లో సందడి నెలకొంది. మండపాల వద్ద భజనలు తదితర కార్యక్రమాలు నిర్వహించారు.

# కామారెడ్డి

## నేత్ర శస్త్రచికిత్స శిబిరం


ఉచితంగా అద్దాలను అందజేస్తున్న ప్రతినిధి లాల్

**కామారెడ్డి పట్టణం:** జిల్లాకేంద్రంలో సోమవారం బాంబేక్లాథ్ హౌజ్, లయన్స్‌క్లబ్ సంయుక్తాధ్వర్యంలో నేత్ర శస్త్రచికిత్స శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 60 ఏళ్లు పైబడిన వృద్ధులకు వైద్య పరీక్షలు జరిపారు. దృష్టిలోపం, మోతిబిందు ఉన్నవారికి శస్త్రచికిత్స నిమిత్తం సిఫారసు చేశారు. పలువురికి ఉచితంగా అద్దాలను అందజేశారు. కార్యక్రమంలో బాంబేక్లాథ్‌హౌజ్ ప్రతినిధి లాల్, లయన్స్‌క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## 8వ రోజు 16,436 మందికి ఎంఆర్ టీకా

**కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే:** జిల్లాలో 8వ రోజు సోమవారం 16436 మందికి ఎంఆర్ టీకా వేశారు. 9నెలల నుంచి ఐదేళ్ల లోపు పిల్లలకు 6554, 5-10 ఏళ్ల పిల్లలకు 5338, 10-16 ఏళ్ల పిల్లలకు 4544 మందికి టీకా వేశామని వైద్య ఆరోగ్య శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. జిల్లాలో 2.45 లక్షల లక్ష్యం కాగా 70 శాతం అధిగమించామని పేర్కొన్నారు.



# వినతులు.. సంతకాల సేకరణ


తలమడ్ల హెచ్‌ఎంకు సామూహిక సెలవుపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

**రాజంపేట(భిక్కనూరు), న్యూస్‌టుడే:** సామూహిక సెలవుకు మద్దతుగా టీఎస్‌సీపీఎస్‌ఈఏ ప్రతినిధులు సోమవారం సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సీపీఎస్ విధానం రద్దు కోసం సెప్టెంబరు 1న ఖిలాఫత్ దివస్ నిర్వహించనున్న నేపథ్యంలో వీరు మండలంలో ఆయా పాఠశాలలకు వెళ్లి మద్దతుగా సంతకాలు సేకరించారు. పలు ఉపాధ్యాయ సంఘాలు మద్దతు ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీఎస్‌సీపీఎస్‌ఈఏ మండలాధ్యక్షుడు పటేల్ అనిల్, విజయ్‌వర్ధన్, గిరి, కమలాకర్, ఎల్లయ్య, ఆనంద్, రాజేందర్, శ్రీను, స్వప్న, స్వామి, శ్యాం తదితరులు పాల్గొన్నారు.

**దోమకొండ:** సీపీఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ.. సామూహిక సెలవు ఇవ్వాలని సోమవారం దోమకొండ మండల పరిషత్ ఉద్యోగులు ఎంపీడీవో శ్రీనివాస్‌గౌడ్‌కు వినతి పత్రం అందజేశారు. సీపీఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ తాము చేస్తున్న ఆందోళనకు అందరు మద్దతు పలకాలని కోరారు. కార్యక్రమంలో పీఆర్ ఏఈ ఆదిత్య రెడ్డి, గ్రామ కార్యదర్శులు ఇంతియాజ్, తిరుపతిరెడ్డి, నరేంద్ర, దుర్గప్రసాద్, అటెండర్ శాంతాబాయి తదితరులు పాల్గొన్నారు.


దోమకొండ ఎంపీడీవో శ్రీనివాస్‌గౌడ్‌కు వినతి పత్రం ఇస్తున్న మండల పరిషత్ ఉద్యోగులు

**గర్గుల్(కామారెడ్డి గ్రామీణం):** కామారెడ్డి మండలం గర్గుల్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సెప్టెంబరు 1న సాముహిక సెలవు కోరుతూ ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయురాలు శారదకు వినతి పత్రం అందజేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. సీపీఎస్ అంతం చేసేవరకు పోరాటం చేస్తామన్నారు. ఉపాధ్యాయులు మల్లేష్, నారాయణరావు, పవన్‌కుమార్ శర్మ, రంగాచారి, శ్యాంకుమార్, రవికుమార్, హబీబ్‌హుస్నీసా తదితరులు పాల్గొన్నారు.


మాచారెడ్డిలో తహసీల్దారు కార్యాలయ బాధ్యుడికి వినతి పత్రం అందజేస్తున్న వీఆర్వోల సంఘం ప్రతినిధులు

**మాచారెడ్డి:** సీపీఎస్ విధానం రద్దును కోరుతూ.. సెప్టెంబరు 1న సామూహిక సెలవును కోరుతూ మాచారెడ్డి మండల వీఆర్వోల సంఘం ప్రతినిధులు సోమవారం వినతిపత్రం అందజేశారు. తహసీల్దారు కార్యాలయ బాధ్యుడికి ఈ వినతిపత్రం అందజేసి సెలవును మంజూరు చేయాలని కోరారు. అలాగే సీపీఎస్‌ను రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు సత్యం, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

**ఇసాయిపేట(మాచారెడ్డి):** సీపీఎస్ విధానాన్ని అమల్లోకి తెచ్చిన సెప్టెంబరు 1న సామూహిక సెలవును కోరుతూ.. మాచారెడ్డి మండలం ఇసాయిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయురాలు వసంతకు సోమవారం వినతిపత్రం అందజేశారు. పాత పింఛన్ విధానాన్ని అమల్లోకి తెచ్చే వరకు ఆందోళనను ఆపేది లేదన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వరూపారాణి, స్వర్ణలత, విజయభారతి, రాజశేఖర్‌రెడ్డి, మహేష్, సురేష్, శ్రీనివాస్, వెంకటి, వంశీ, తిరుపతి, హైమద్ తదితరులు పాల్గొన్నారు.


ఇసాయిపేటలో ప్రధానోపాధ్యాయురాలికి వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

## వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న ఐకేపీ ఏపీఎం ప్రసన్నకుమార్

**బీబీపేట(దోమకొండ), న్యూస్‌టుడే:** బీబీపేట మండల కేంద్రంలో వంద శాతం మరుగుదొడ్ల నిర్మాణమే లక్ష్యంగా ఐకేపీ, అంగన్‌వాడీ సిబ్బంది అధికారులు కదిలారు. సోమవారం గ్రామంలోని పలు కాలనీల్లో తిరుగుతూ... మరుగుదొడ్ల నిర్మాణాలపై అవగాహన కల్పించారు. మరుగుదొడ్ల నిర్మాణం చేసుకోని ఎడల ప్రభుత్వ సంక్షేమ పథకాలకు వర్తింపజేయమని వారు తెలిపారు. ఇప్పటి వరకు నిర్మాణం చేసుకోని వారికి నోటీసులు అందజేశారు. కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం ప్రసన్నకుమార్, గ్రామ కార్యదర్శి తిరుపతిరెడ్డి, ఐకేపీ, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

**కామారెడ్డి గ్రామీణం, న్యూస్‌టుడే:** జిల్లా కేంద్రంలో కామారెడ్డి మండల పరిషత్ నూతన భవనం ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటనను విజయవంతం చేయాలని ఎంపీపీ మంగమ్మ, తెరాస మండలాధ్యక్షుడు పిప్పిరి ఆంజనేయులు, ఆత్మకమిటీ ఛైర్మన్ బల్వంత్‌రావు పేర్కొన్నారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు భవనాన్ని మంత్రి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుత్వవిప్ గంప గోవర్ధన్ హాజరవుతారని తెలిపారు. కార్యక్రమానికి మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, తెరాస నాయకులు పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు.

## నేరుగా సరకులు సరఫరా చేయాలి

**కామారెడ్డి గ్రామీణం, న్యూస్‌టుడే:** అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రభుత్వం ఐసీడీఎస్‌శాఖ ద్వారా సరకులను నేరుగా సరఫరా చేయాలని అంగన్‌వాడీ టీచర్స్, సహాయకుల సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు భారతి పేర్కొన్నారు. ఈ మేరకు కామారెడ్డిలో సోమవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేసే వస్తువులు రేషన్ దుకాణాల వద్ద తెచ్చుకోవాలనే నిర్ణయం ఉపసంహరించుకోవాలన్నారు. తెరాస ప్రభుత్వం అధికారులు ఆదేశాలు జారీ చేసిందన్నారు. దీంతో అంగన్‌వాడీ టీచర్లకు, గర్భిణులకు, బాలింతలకు ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. రవాణా ఖర్చులు తగ్గించుకోవడానికి ఈ చర్యకు పాల్పడుతోందన్నారు. ప్రభుత్వం వెంటనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి సిద్ధిరాములు పాల్గొన్నారు.

## నిండు కుండలా పోచారం ప్రాజెక్టు

**నాగిరెడ్డిపేట, న్యూస్‌టుడే:** పోచారం ప్రాజెక్టు ఎగువ ప్రాంతంలో భారీగా వర్షాలు కురుస్తుండటంతో వరద నీరు చేరి ప్రాజెక్టులో పూర్తి స్థాయి నీటి మట్టానికి చేరుకొంది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 1.82 టీఎంసీలు (1464 ఎంసీఎఫ్‌టీలు) కాగా సోమవారం పూర్తి స్థాయికి చేరుకొని ప్రాజెక్టు మీదుగా స్వల్పంగా నీరు దిగువకు జాలు వారుతోంది. ప్రాజెక్టు ఎగువ నుంచి 420 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టులోకి వచ్చి చేరుతుండగా..277 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టుపైనుంచి దిగువకు వెళ్తుండగా..ప్రధాన కాలువ నుంచి 143 క్యూసెక్కుల నీటిని ఆయకట్టుకు వదిలినట్లు నీటిపారుదలశాఖ ఏఈ కేశవరెడ్డి తెలిపారు.

## బియ్యం అందజేత

**యాడారం(దోమకొండ), న్యూస్‌టుడే:** బీబీపేట మండలం యాడారంలోని ఏయిమ్ ఫర్ సేవ అనాథాశ్రమంలో సోమవారం దోమకొండ మండల భాజపా ప్రధాన కార్యదర్శి చింతల రాజేశ్ బియ్యం అందజేశారు. ప్రతి నెల తన వంతుగా 50 కిలోల బియ్యం అందిస్తానని ప్రకటించారు. కార్యక్రమంలో ఏయిమ్ ఫర్ సేవ అనాథాశ్రమ ప్రతినిధులు పాల్గొన్నారు.

**దోమకొండ:** దోమకొండలోని ఇమ్మాన్యుయేల్ అనాథాశ్రమంలో సోమవారం కామారెడ్డికి చెందిన లయన్స్‌క్లబ్ వివేకానంద ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు కైలాస్ సంతోష్‌కుమార్ జన్మదినం సందర్భంగా చిన్నారులకు అల్పాహారం, పౌష్టికాహార ద్రావణాలను అందించారు. కార్యక్రమంలో అర్చిత్ గౌడ్, ప్రవీణ్, భూపేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


యాడారంలోని అనాథాశ్రమంలో బియ్యం అందిస్తున్న రాజేశ్

# దక్షిణ ప్రాంగణంలో గణపతి యజ్ఞం

**భిక్కనూరు, న్యూస్‌టుడే:** గణేశ్ ఉత్సవాల్లో భాగంగా తెవివి దక్షిణ ప్రాంగణంలో సోమవారం గణపతి యజ్ఞం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణేశ్ మండపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యాగశాలలో వేదపండితులు యజ్ఞం పూర్తిచేశారు. యజ్ఞం పూర్తయ్యేవరకు విద్యార్థులందరూ ఉపవాస దీక్షలు చేశారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు తీసుకున్నారు. తర్వాత ప్రాంగణ ఆవరణలో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ అంజయ్య, సహాయ ఆచార్యులు, ఒప్పంద అధ్యాపకులు, విద్యార్థి ఐకాస నాయకులు పాల్గొన్నారు.


యజ్ఞం నిర్వహిస్తున్న విద్యార్థులు, ఆచార్యులు

**కామారెడ్డి:** జిల్లా పాలనాధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో సోమవారం పాలనాధికారి సత్యనారాయణతోపాటు, ఆయాశాఖల అధికారులు, ఉద్యోగులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**భిక్కనూరు:** మండలకేంద్రంలోని ఆదర్శ యువజన సంఘం గణేశ్ మండపంలో సోమవారం అన్నదానం నిర్వహించారు. గజ్జెల భిక్షపతి, దేవుని భాగయ్య అన్నదాన కార్యక్రమానికి ఆర్థిక సహాయం చేశారు. కార్యక్రమంలో యువజన సంఘ ప్రతినిధులు ఉప్పరి సాయిలు, రాజు, దేవుని గంగయ, దేవుని సాయిలు, రాజేందర్, చిన్న భూమయ్య, స్వామి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.


అన్నదానం చేస్తున్న విద్యార్థులు



నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

# నల్లబ్యాడ్జీలతో బీఎస్ఎన్ఎల్ ఉద్యోగుల నిరసన

**నిజామాబాద్ అర్బన్, న్యూస్‌టుడే:** బీఎస్ఎన్ఎల్‌లో ఉద్యోగ బదిలీల ప్రక్రియలో తీవ్ర జాప్యం చేస్తూ ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేయడాన్ని నిరసిస్తూ సోమవారం భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి ఉద్యోగులు నిరసన తెలిపారు. బీఎస్ఎన్ఎల్ ఎన్ఎఫ్‌టీఈ ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో ఈ నిరసన చేపట్టారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే బదిలీల ప్రక్రియ ముగించాలని, అక్రమ డిప్యుటేషన్లను రద్దు చేయాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్‌టీఈ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## నేత్రదానం

**కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే:** లయన్స్‌క్లబ్ సీనియర్ సభ్యుడు బాస రఘు మాతృమూర్తి లక్ష్మీబాయి సోమవారం మృతిచెందగా కుటుంబ సభ్యుల కోరిక మేరకు నేత్రదానం చేశారు. నేత్రాలను సేకరించి రాజధానిలోని నేత్రనిధికి పంపారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ మాజీ గవర్నర్ వీటీ రాజ్‌కుమార్, క్లబ్ అధ్యక్షుడు రమేష్, ప్రధాన కార్యదర్శి నిమ్మ దామోదర్‌రెడ్డి, కోశాధికారి గంగాధర్, ప్రతినిధులు రాజన్న, శ్యాంగోపాల్, వెంకటేశ్వర్‌రావు తదితరులున్నారు.

# 4.50 కిలోల బరువుతో శిశువు జననం

**ఎల్లారెడ్డి, న్యూస్‌టుడే:** ఎల్లారెడ్డి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో సోమవారం సాయంత్రం విఠబాయి, సుభాష్ దంపతులకు 4.50 కిలోల బరువుతో శిశువు జన్మించింది. సంగారెడ్డి జిల్లా నారాయణ్‌ఖేడ్ మండలం రాకల్ తండాకు చెందిన ఆమె ప్రసవం నిమిత్తం ఎల్లారెడ్డి ఆసుపత్రికి వచ్చినట్లు వైద్యుడు రవీంద్రమోహన్ తెలిపారు. ఆమెకు శస్త్ర చికిత్స నిర్వహించి శిశువును తీసినట్లు పేర్కొన్నారు. తల్లీ పిల్ల క్షేమంగా ఉన్నారని ఆయన తెలిపారు.



ఎల్లారెడ్డి ఆసుపత్రిలో 4.50 కిలోల బరువుతో జన్మించిన శిశువు

# ప్రతి వైద్యుడు సమయపాలన పాటించాలని ఆదేశాలు

ఈనాడు కథనానికి స్పందన

**నిజామాబాద్ వైద్యవిభాగం, న్యూస్‌టుడే:** 'ఈనాడు' ప్రధాన సంచికలో 'ఈ జాప్యానికి మందేది?' అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి ఉన్నతాధికారులు స్పందించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం జిల్లా ప్రభుత్వ వైద్యకళాశాల అనుబంధ ఆస్పత్రిలో పనిచేస్తున్న వైద్యులు ప్రతి ఒక్కరు సమయపాలన పాటించాలని ఆస్పత్రి సూపరింటెండెంట్ రాములు సోమవారం సాయంత్రం ఆదేశాలు జారీ చేశారు. ఇక నుంచి ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ప్రతి వైద్యుడు, ఫ్యాకల్టీలు, సీనియర్ రెసిడెన్సీలు, పీజీలు.. ఇలా అందరూ సమయపాలన పాటించాలని సూచించారు. ఉన్నతాధికారుల ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించినా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# ఇందూరు జట్టు విజయకేతనం

**కంఠేశ్వర్,న్యూస్‌టుడే:** మేజర్ ధ్యాన్‌చంద్ స్మారకార్థం నిర్వహిస్తున్న హాకీ టోర్నమెంటులో స్థానిక ఇందూరు హాకీ అసోసియేషన్ జట్టు విజయకేతనం ఎగురవేసింది. ప్రారంభం నుంచే వర్షం అంతరాయం కలిగిస్తున్నా సెమీ ఫైనల్ వరకు పోటీలు జరిగాయి. సోమవారం వర్షం కారణంగా పెనాల్టీ షూటౌట్ ద్వారా విజేతలను ఎన్నుకున్నారు. ఇందులో ఇందూరు హాకీ అసోసియేషన్ మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. ద్వితీయ స్థానంలో హైదరాబాద్ సాయి జట్టు నిలిచింది. తృతీయ స్థానంలో నాందేడ్ ఖాల్సా జట్టు నిలిచింది. విజేతలుగా నిలిచిన జట్లకు ఒలింపిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గడీల శ్రీరాములు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వర్షం అడ్డు వచ్చినా టోర్నమెంటును చక్కగా నిర్వహించారన్నారు. గెలుపొందిన జట్లకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో హైదరాబాద్ సాయి జట్టు కోచ్ మధుకరణ్, ఇందూర్ హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు ముఖీం ఖురేషి, సంతోష్, హరీష్‌కుమార్, స్వామికుమార్ తదితరులు పాల్గొన్నారు.



ట్రోఫీ అందుకుంటున్న విజేత జట్టు



ఎల్లారెడ్డిలో సంబరాలు చేసుకొంటున్న తెదేపా నాయకులు

# నంద్యాలలో గెలుపుపై తెదేపా సంబరాలు

**ఎల్లారెడ్డి, న్యూస్‌టుడే:** ఆంధ్రప్రదేశ్‌లోని నంద్యాలలో జరిగిన ఉప ఎన్నికలో తెదేపా అభ్యర్థి 27 వేల మెజారిటీతో గెలుపొందడం హర్షణీయమని తెదేపా జిల్లా అధ్యక్షుడు వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి అన్నారు. సోమవారం ఎల్లారెడ్డిలో నంద్యాలలో గెలుపుపై టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. మిఠాయిలు పంపిణీ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. 2019 ఎన్నికల్లో తెలంగాణలో అత్యధిక సీట్లు వచ్చేలా కృషి చేస్తామన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం చెందుతున్నారని విమర్శించారు. ప్రాజెక్టులు పూర్తి చేయడం లేదన్నారు. రూ.16 వేల కోట్ల మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణను రూ.72 వేల కోట్ల అప్పులకు తీసుకువెళ్లినట్లు పేర్కొన్నారు. ఉద్యోగ నియామకాలు లేక నిరుద్యోగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇకనైనా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జనార్ధన్‌రెడ్డి, జలందర్‌రెడ్డి, పరంధాములు, శ్రీనివాస్‌రెడ్డి, అఫీజ్, గోవింద్ ఉన్నారు.

# కాంస్యం సాధించిన జిల్లా క్రీడాకారుడికి సన్మానం

**కామారెడ్డి క్రీడా విభాగం, న్యూస్‌టుడే :** ఎల్లారెడ్డి నియోజకవర్గానికి చెందిన మహ్మద్ బాబా కామారెడ్డి జిల్లా కేంద్రంలో స్పెషల్ పార్టీలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఆయన ఇప్పటి వరకు 8 సార్లు జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొన్నారు. ఈ నెల 14న 2017లో అమెరికా దేశం లాస్‌ఏంజెల్స్ వేదికగా జరిగిన అంతర్జాతీయ పోలీసు అథ్లెటిక్స్ పోటీల్లో 100 మీటర్ల పరుగు, 110 మీటర్ల హర్డిల్స్ విభాగంలో తలబడ్డారు. 100 మీటర్ల పరుగులో తృతీయ స్థానంలో నిలిచి కాంస్యపతకం సాధించారు. ఈ మేరకు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఇందిరా గాంధీ స్టేడియంలో మహ్మద్‌బాబాను ప్రతినిధులు సన్మానించారు.



అంతర్జాతీయ స్థాయి పోటీల్లో కాంస్య పతకం సాధించిన మహ్మద్‌బాబా

# అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే:** కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు శాఖలో అతిథి అధ్యాపకులుగా తాత్కాలిక పద్ధతిన పనిచేయడానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ సి. ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏదైనా గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి ఎంఏ తెలుగు 55 శాతం మార్కులతో ఉత్తీర్ణులవ్వాలన్నారు. నెట్, పీహెచ్‌డీ ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. నిరుద్యోగులతో పాటు విశ్రాంత ఉద్యోగులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ నెల 31వ తేదీ సాయంత్రం 4 గంటల లోగా తెలుగుశాఖలో దరఖాస్తులను అందజేయాలన్నారు.

# ఎన్‌సీసీ శిబిరం ప్రారంభం

**నిజామాబాద్ క్రీడావిభాగం :** 12వ తెలంగాణ బెటాలియన్ నిజామాబాద్ ఆధ్వర్యంలో సీఏటీసీ-6 ఎన్‌సీసీ శిక్షణ శిబిరం సోమవారం రాజారాం స్టేడియంలో లాంఛనంగా ప్రారంభమైంది. ఇందులో ఆదిలాబాద్, కరీంనగర్, సంగారెడ్డి, నిజామాబాద్ నాలుగు జిల్లాల నుంచి 600 మంది సీనియర్ (ఎస్‌డీ, ఎస్‌డబ్ల్యూ), జూనియర్(జేడి, జేడబ్ల్యూ) డివిజన్ల కేడెట్లు పాల్గొంటున్నారు. వీరికి ఆర్మీ, నాన్ ఆర్మీ అంశాల్లో 10 రోజుల పాటు శిక్షణ కొనసాగనుంది. మంగళవారం ఉదయం 10 గంటలకు గ్రూప్ కమాండర్ కల్నల్ డి.కే.గుప్తా ముఖ్యఅతిథిగా హాజరై కేడెట్ల గౌరవవందనం స్వీకరించి ప్రారంభోత్సవ ఉపన్యాసం చేస్తారు. తదుపరి శిక్షణ కార్యక్రమాలు మొదలవుతాయి.

## కర్ణాటక పర్యటనకు వెళ్లిన మార్కెట్ కార్యదర్శి

**నిజామాబాద్ వ్యవసాయం, న్యూస్‌టుడే:** నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డు కార్యదర్శి స్వరూపరాణి కర్ణాటక రాష్ట్ర పర్యటనకు వెళ్తున్నట్లు మార్కెట్‌వర్గాలు వెల్లడించాయి. మంగళ, బుధవారాల్లో పలు మార్కెట్లకు సంబంధించి వ్యవహారాలపై క్షేత్రస్థాయి సందర్శన చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఏడుగురు సభ్యుల బృందంతో కలిసి ఆమె అధికారిక పర్యటన జరుపుతున్నట్లు వివరించారు.

# ప్రజావాణిలో 108 ఫిర్యాదుల స్వీకరణ

**కామారెడ్డి, న్యూస్‌టుడే:** జిల్లా పాలనాధికారి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో 108 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని ఆయా ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ సమస్యలపై ఫిర్యాదులు, వినతులను సమర్పించారు. పాలనాధికారి సత్యనారాయణ, సంయుక్త పాలనాధికారి సత్తయ్య, డీఆర్వో మణిమాల బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ప్రధానంగా రెవెన్యూ, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చాయి. రామారెడ్డి మండలం అన్నారం, రెడ్డిపేటకు చెందిన పలువురు గిరిజనులు తరలివచ్చారు. తాము సాగు చేస్తున్న భూముల్లో ఆటవీశాఖ అధికారులు తవ్వకాలు చేపడుతున్నారని, తమకు న్యాయం చేయాలని కోరారు. ఫిర్యాదులను పరిశీలించి తక్షణమే పరిష్కరించాని ఆయా శాఖల అధికారులకు పాలనాధికారి సత్యనారాయణ ఆదేశించారు.



ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న పాలనాధికారి సత్యనారాయణ, జేసీ సత్తయ్య

### జనహిత సమీకృత ఫిర్యాదుల కేంద్రాన్ని వినియోగించుకోవాలి

**కామారెడ్డి, న్యూస్‌టుడే:** జనహిత సమీకృత ఫిర్యాదుల కేంద్రాన్ని ప్రజలు వినియోగించుకోవాలని పాలనాధికారి సత్యనారాయణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ సమస్యలపై ఫిర్యాదులు అందజేయొచ్చన్నారు. ఉన్న గ్రామం నుంచి కూడా కేంద్రానికి చరవాణి ద్వారా, వాట్సాప్ ద్వారా ఫిర్యాదులు పంపవచ్చన్నారు. 94941 81920 నంబరుకు ఫోన్, వాట్సాప్ ద్వారా నివేదించొచ్చని వివరించారు. జనహిత సమీకృత ఫిర్యాదుల కేంద్రంలో ఇప్పటి వరకు 245 ఫిర్యాదులు వచ్చినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

# మంత్రుల పర్యటన ఏర్పాట్ల పరిశీలన

**భిక్కనూరు, న్యూస్‌టుడే:** భిక్కనూరు మండలంలో పలు ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొనడానికి మంత్రులు జూపల్లి కృష్ణారావు, పోచారం శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం రానున్నారు. ఈ నేపథ్యంలో వారి పర్యటన ఏర్పాట్లను ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ సోమవారం పరిశీలించారు. బస్వాపూర్ ఉన్నత పాఠశాలలో నాలుగు అదనపు గదుల నిర్మాణాలకు భూమిపూజ చేసిన అనంతరం వారు భిక్కనూరు చేరుకుంటారు. గ్రామ పంచాయతీ కార్యాలయంపై నూతనంగా నిర్మించిన సమావేశ మందిరాన్ని ప్రారంభిస్తారు. అనంతరం ఎస్‌వీ గార్డెన్స్‌లో నిర్వహించనున్న సభలో పాల్గొంటారు. ఈ మేరకు ప్రభుత్వ విప్ భిక్కనూరు పంచాయతీ కార్యాలయాన్ని పరిశీలించారు. ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు. వెంట ఎంపీపీ సుదర్శన్, జడ్పీటీసీ సభ్యుడు నంద రమేశ్, సర్పంచి నర్సింహారెడ్డి, ఏఎంసీ ఛైర్మన్ అమృతారెడ్డి, నర్సింలు, పీఆర్ డీఈ మురళి, సుబ్బారావు తదితరులున్నారు.



భిక్కనూరులో ఏర్పాట్లు పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్

# డయల్ యువర్ ఎస్పీకి తొమ్మిది ఫిర్యాదులు

**కామారెడ్డి, న్యూస్‌టుడే:** పోలీసుశాఖకు సంబంధించి సమస్యలు తెలుసుకునేందుకు సోమవారం నిర్వహించిన డయల్ యువర్ ఎస్పీకి తొమ్మిది ఫిర్యాదులు వచ్చాయి. ఫిర్యాదుదారులతో ఎస్పీ శ్వేత మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. కామారెడ్డి ఠాణా పరిధిలో నాలుగు, బాన్సువాడ, బిచ్కుంద, జుక్కల్, నస్రుల్లాబాద్, ఎల్లారెడ్డి పరిధిలో ఒక్కో ఫిర్యాదు వచ్చాయి. ఈ ఫిర్యాదులను తక్షణమే పరిశీలించాలని సంబంధిత ఠాణాల అధికారులకు ఎస్పీ ఆదేశించారు.

## ఆందోళనకు మద్దతు

**కామారెడ్డి:** సీపీఎస్ విధానం రద్దు చేయాలని డిమాండు చేస్తూ వచ్చే నెల ఒకటిన ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు చేపడుతున్న ఆందోళనకు పంచాయతీరాజ్ మినిస్ట్రీయల్ ఉద్యోగుల సంఘం సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ఆ సంఘం ప్రతినిధులు తెలిపారు. సీపీఎస్ విధానం రద్దు చేయాలన్నారు. ఆందోళనకు తమ సంఘం సంపూర్ణ మద్దతు ఇస్తోందని జిల్లా అధ్యక్షుడు చిన్నారెడ్డి, కామారెడ్డి తాలూకా అధ్యక్షుడు మల్హారి, ప్రతినిధులు బాలకృష్ణ, విజయ్‌కుమార్ తెలిపారు.

# విద్యుత్తు ఉద్యమ అమరులకు నివాళి



నివాళులర్పిస్తున్న సీపీఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, తదితరులు

**కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే:** చంద్రబాబు పాలనలో విద్యుత్తు రుసుములు తగ్గించాలని చేసిన ఉద్యమంలో అసువులుబాసిన అమరులకు సోమవారం వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. తెదేపా ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరించి అమాయకులను పొట్టనపెట్టుకుందన్నారు. విష్ణువర్ధన్, రామకృష్ణ, బాలస్వామి తదితరులు మృతిచెందారన్నారు. నిరంకుశత్వం ఫలితంగానే తెదేపా ఓటమి చెందిందన్నారు. సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కట్ల భూమన్న మాట్లాడుతూ.. తెదేపా ప్రపంచ బ్యాంకు, కార్పొరేటీకరణకు వత్తాసు పలికిందన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఎస్‌పీ జిల్లా కార్యదర్శి కొత్త నర్సింలు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి సిద్ధిరాములు, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మోతీరాం నాయక్, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి అరుణ్, పీడీఎస్‌యూ డివిజన్ కార్యదర్శి విఠల్, ఆయా పార్టీల నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## చోరీకి యత్నం

**కామారెడ్డి:** జిల్లా కేంద్రంలోని సైలాన్‌బాబా కాలనీలో ఒక ఇంట్లో చోరీకి యత్నం జరిగింది. పట్టణ సీఐ శ్రీధర్‌కుమార్ కథనం ప్రకారం.. వహీద్‌అలీ అనే వ్యక్తి కుటుంబ సభ్యులు తమ ఇంటికి తాళం వేసి హైదరాబాద్‌కు వెళ్లారు. ఆదివారం రాత్రి వచ్చి చూసే సరికి తాళం పగులగొట్టి ఉంది. దీంతో పోలీసులకు సమాచారం అందించగా ఘటన స్థలాన్ని సీఐ పరిశీలించారు. బీరువాను వెతికినప్పటికీ అందులో దొంగలకు ఎలాంటి వస్తువులు దొరకలేదు.

# కలెక్టరేట్ ఎదుట ధర్నా




కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి ప్రతినిధులు

**కామారెడ్డి పట్టణం:** సీపీఎస్‌ను రద్దు చేసి పాత పింఛను విధానం అమలు చేయాలని డిమాండు చేస్తూ సోమవారం ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ర్యాలీ, ధర్నా నిర్వహించిన అనంతరం జిల్లా పాలనాధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ.. స్వరాష్ట్రంలో ఉపాధ్యాయులకు జరిగే అన్యాయాన్ని సహించేది లేదన్నారు. త్వరలో జరిగే ఆందోళనలనకు యంత్రాంగం పూర్తి బాధ్యత వహించాలన్నారు. కార్యక్రమంలో ప్రతినిధులు ఎంఏ ఆది, రమేష్, సత్యనారాయణ, అంజయ్య, మనోహర్, సుమిత్రానంద్, రమణ, దానయ్య, వాసు, అనిల్, ప్రశాంత్, వెంకటి, ప్రవీణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### సీపీఎస్‌ను రద్దు చేయాలని వినతి



జిల్లా పాలనాధికారికి వినతిపత్రం అందజేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయ ప్రతినిధులు

**కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే:** సీపీఎస్‌ను రద్దు చేయాలని డిమాండు చేస్తూ సోమవారం జిల్లా పాలనాధికారి సత్యనారాయణకు ఉద్యోగ, ఉపాధ్యాయ ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. పాత పింఛను విధానం అమలు చేయాలని కోరారు. ఉపాధ్యాయ, ఉద్యోగులకు భద్రత లేదన్నారు. రాష్ట్రంలో 1.25 లక్షల మందికి ఉద్యోగుల భవిత ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ఈ విషయమై ప్రభుత్వం స్పందించాలని కోరారు. లేకుంటే ఆందోళన కార్యక్రమాలను ఉద్ధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో సీపీఎస్‌ఈఏ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి ఎల్లారెడ్డి, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# అడవి పందుల దాడిలో మొక్కజొన్న పంట ధ్వంసం




భవానిపేటలో అడవి పందులు దాడిలో ధ్వంసమైన మొక్కజొన్నను చూపుతున్న బాధిత రైతులు

**మాచారెడ్డి, న్యూస్‌టుడే:** మాచారెడ్డి మండలంలోని భవానిపేట, ఆరేపల్లి గ్రామాల్లో అడవి పందుల దాడిలో సోమవారం పదెకరాల వరకు మొక్కజొన్న పంట ధ్వంసమైంది. భవానిపేట గ్రామానికి చెందిన పత్తిరి లక్ష్మణ్, తోట నాగరాజు, గోపు శ్రీనివాస్, మొలుగు రాజు, చిట్కుల రాజిరెడ్డి, పత్తిరి గంగయ్య, ఇస్తిరి ఎల్లయ్య తదితర రైతులకు చెందిన పదెకరాలకు పైగా పంట పాడైందని బాధిత రైతులు 'న్యూస్‌టుడే'తో చెప్పారు. అలాగే మండలంలోని ఆరేపల్లి గ్రామానికి చెందిన పలువురి మక్క పంటను సైతం అడవి పందులు పాడు చేశాయి. బాధిత రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని వారు కోరుతున్నారు.




ఆరేపల్లి శివారులో అడవి పందులు పాడు చేసిన మొక్కజొన్న పంట



తేనె తేటల నవకంపు
సోనలకును సాటియగును
మా తెనుగు భాషామతల్లి
- సురవరం ప్రతాపరెడ్డి



విద్యార్థి.. మాతృభాషలో విద్యనభ్యసించినప్పుడే పరిపూర్ణ మూర్తిమత్వాన్ని అభివృద్ధి చేసుకోగలడు
మహాత్మాగాంధీ




శిశువుకు తల్లిపాలు ఎలాంటివో.. విద్యార్థికి మాతృభాష బోధన అలాంటిది
రవీంద్రనాథ్ ఠాగూర్

# అ ఆలు వికాసానికి సోపానాలు

## అన్నింటా తెలుగు.. అమలు అత్యవసరం

## అందమైన అక్షరాలతో అరుదైన ఫలితాలు

నేడు తెలుగు దినోత్సవం



భాషోద్యమనాయకుడు గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని పురస్కరించుకొని ఆగస్టు 29న వ్యవహారిక భాషా దినోత్సవం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో తెలుగు అమలు తీరుతెన్నులపై 'న్యూస్‌టుడే' అందిస్తున్న ప్రత్యేక కథనం.

ఎందరో మహానుభావులు అమ్మభాషను కీర్తించారు.. భాషా ప్రాముఖ్యతను చాటిచెప్పారు. పదసంపుటిలను ఆవిష్కరించారు. తెలుగుకు అరుదైన గౌరవం తీసుకొచ్చారు. మారుతున్న కాలానికి అనుగుణంగా మన తెలుగును ఇనుమడింప జేయడానికి కృషి చాలా అవసరం. అమ్మభాష అ..ఆ.. అక్షర ముత్యాలు వికాసానికి సోపానాలుగా నిలుస్తాయనేది గుర్తించాల్సిన అవసరముంది. గతంలో తెలుగుకు విశిష్ట ప్రాధాన్యం కల్పించినప్పటికీ.. ఈనాటి అంతర్జాలం, చరవాణి, వాట్సప్, ట్విట్టర్ వంటి సామాజిక మాధ్యమాల దాడులు.. పరభాషా వ్యామోహం.. వెరసి మనభాషకు ప్రాధాన్యం తగ్గుతూ వస్తోంది. ఈ నేపథ్యంలో తెలుగుకు పట్టాభిషేకం చేసేందుకు కృషిచేద్దాం.

న్యూస్‌టుడే, నిజామాబాద్ సాంస్కృతికం

గతమెంతో ఘనం అని చెప్పుకోవడానికే తప్ప ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ప్రభుత్వ కార్యాలయాలు, ప్రచార సూచికలపై తెలుగు అమలు అంతంత మాత్రంగానే ఉంది. ప్రభుత్వాలు మారుతున్నా.. తెలుగుభాష అమలు మాత్రం పూర్తిస్థాయిలో కనిపించడం లేదు. ఉన్నతాధికారులు వంద శాతం అమలు చేయాలని ఘంటాపథంగా చెబుతున్నా క్షేత్రస్థాయిలో అది కనిపించడం లేదు. అధికారులు ఆదేశించినప్పుడు మాత్రమే సిబ్బంది తూతూ మంత్రంగా విధులు నిర్వహిస్తూ మాకెందుకులే అని చేతులు దులిపేసుకొంటున్నారు. దీంతో తెలుగు అమలు శాతం తగ్గుతూ వస్తోంది. సేవా కార్యక్రమాల్లో తలమునకలవుతోన్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులూ అమ్మభాషపై అభిమానం చాటాల్సిన అవసరం ఉంది. అప్పుడే అధికారులు చేస్తున్నకృషికి చేయూతనందుతుంది. జిల్లాలో వివిధ సంస్థలు, యువజన సంఘాలు సుమారు 800 వరకు ఉన్నాయి. గ్రామస్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు తెలుగు అమలుకు చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తే నిజామాబాద్ జిల్లా రాష్ట్రస్థాయిలో ఉత్తమంగా నిలుస్తుంది. మరుగునపడుతున్న తెలుగు భాషకు మెరుగులు దిద్దాల్సిన బాధ్యత ఉంది.


### తిప్పి పంపారు



డి.వి.రాయుడు

గత ఉమ్మడి జిల్లాలో తెలుగు అమలుకు కృషి చేసిన అధికారుల్లో ముఖ్యులు 2004లో అప్పటి కలెక్టర్ డి.వి.రాయుడు. తెలుగుభాష అమలుతో తనకున్న మక్కువ చాటారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల భవనాలకు తెలుగులో పేర్లు ఉండాలని, కార్యకలాపాలను పూర్తిగా తెలుగులో రాయాలని ఆదేశాలు జారీచేశారు. ఆంగ్లంలో వచ్చిన ఉత్తరాలపై 'తెలుగులో రాయనందున తిప్పి పంపడమైనది' అంటూ ముద్రవేసేవారు. వందశాతం అమలు పరిచిన అధికారిగా రాష్ట్రంలోనే ఉత్తమ పురస్కారాన్ని అందుకొన్నారు. 2006లో అప్పటి సీనియర్ న్యాయమూర్తి మంగారి రాజేందర్ తెలుగులోనే తొమ్మిది తీర్పులు ఇచ్చి తన మమకారాన్ని చాటుకున్నారు.







జిల్లాకేంద్ర గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన నైపుణ్య శిక్షణ తరగతుల సూచిక



ఆంగ్లంలో భూమి కొలతలశాఖ కార్యాలయ సూచిక



ఆంగ్లంలో హరిత ఇన్ ఇందూరు(పర్యాటక శాఖ)సూచిక

## ఐదో తరగతి వరకు తప్పనిసరి




- ఏ.సూర్యప్రకాశ్, విశ్రాంత ప్రధానాచార్యులు

తెలుగు భాషపై మమకారం పెంచుకోవాలి. అమలుపై చిత్తశుద్ధి ముఖ్యం. అధికారులే కాకుండా కవులు, సాహితీవేత్తలు, సాహితీ అభిమానులు ఈ దిశగా ఆలోచించాలి. పాఠశాలల్లో ఐదోతరగతి వరకు తప్పకుండా తెలుగుమాధ్యమం అవసరం. అప్పుడే అమ్మభాష వందశాతం అమలుకు నోచుకుంటుంది.

## సమన్వయం అవసరం

గ్రామ సచివాలయం నుంచి రాష్ట్ర సచివాలయం వరకు తెలుగు పక్కాగా అమలు చేయాల్సిన అవసరం ఉన్నా శాఖల మధ్య సమన్వయలోపంతో అమలుకు నోచుకోవటం లేదు. ప్రభుత్వ కార్యాలయాల్లో తెలుగుభాష అమలుతీరు ఎలా ఉందో పర్యవేక్షించేందుకు జిల్లా రెవెన్యూ అధికారి కార్యాలయంలో ప్రత్యేక విభాగం ఉంటుంది. అన్ని కార్యాలయాల్లో ప్రతి నెలా తెలుగు అమలుపై నివేదిక అందించాల్సి ఉంటుంది. కానీ ఆయా శాఖాధికారుల అలసత్వంతో అమలు నివేదికలు సంబంధిత విభాగానికి అందడం లేదు. కేవలం కొన్నిశాఖలు మాత్రమే స్పందిస్తున్నాయి. శాఖల్లో ఎంతశాతం తెలుగు అమలు అవుతుందో సమగ్రంగా వివరాలు లేవు. నిజామాబాద్‌లోని ఆయా శాఖల్లో తెలుగు అమలు జరుగుతున్న తీరు ఇలా ఉంది.

### 2017 ఏప్రిల్ నుంచి జూన్ వరకు అమలు తీరు




అ : జిల్లా మార్కెటింగ్ అధికారి
ఆ : ర.భ.శాఖ నిజామాబాద్
ఇ : జిల్లాగ్రామీణాభివృద్ధిశాఖ
ఈ : జిల్లా యువజనక్రీడలశాఖ
ఉ : కార్యనిర్వాహక అభియంత, ప్రజారోగ్యవిభాగం
ఊ : జిల్లా ముఖ్యప్రణాళిక అధికారి
ఎ : మద్యనిషేధ పర్యవేక్షణాధికారి
ఏ : జిల్లా పంచాయతీ శాఖ

### ప్రాథమిక స్థాయి నుంచే



పిల్లలకు ప్రాథమికస్థాయి నుంచే తెలుగుపై అభిమానాన్ని కలిగించాలి. ఆంగ్లభాషపై వ్యామోహంతో తెలుగును విస్మరిస్తున్నారు. 56 అక్షరాల వర్ణమాలను పక్కనపెట్టి, కేవలం 26 అక్షరాలనే నేర్పించడం మానుకోవాలి. అలాగే చేతిరాతపై పట్టు సాధించాలి. లేకపోతే సరైన ఫలితాలు సాధించలేరు. ఇదే కారణంతో ఉన్నత విద్య చదువుతున్న యువకులు వార్షిక పరీక్షలను మూడుగంటల పాటు ఓపికగా రాయలేకపోతున్నారు. - డాక్టర్ కాసర్ల నరేశ్‌రావు



### విశిష్టతను చాటాలి

తెలుగు భాష ప్రాముఖ్యతను, దాని విశిష్టతను చాటడానికి ప్రతి ఒక్కరు నడుం బిగించాలి. అన్ని పాఠశాలల్లో పక్కాగా తెలుగు అమలుకు కృషి చేయాలి. అప్పుడే పిల్లలకు తెలుగుపై మక్కువ పెరుగుతుంది. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఈ దిశగా తెలుగు అమలుకు కృషిచేయాలి.
- కందాళై రాఘవాచార్య, వి.పి.చందన్‌రావు, ఇందూరు జంటకవులు

# భాషేదైనా భావమొక్కటే..

## తెలుగులో రాణిస్తున్న పరభాషీయులు

మాతృభాష కాకున్నా తెలుగుపై మమకారాన్ని పెంచుకున్నారు. భాషేదైనా భావాన్ని ఆవిష్కరిస్తున్నారు. హిందీ, ఉర్దూ, ఖత్రీ, కన్నడ, మరాఠీ భాషలకు చెందిన వారు భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతున్నారు. స్నాతకోత్తర స్థాయి, పరిశోధన, అవధానం, రచన, సాహితీ రంగంలో రాణిస్తున్నారు.



ఓంప్రకాశ్‌ను సత్కరిస్తున్న నాగఫణిశర్మ (దాచిన చిత్రం)

### అవధానిగా ఓంప్రకాశ్ బోచ్కర్

నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లికి చెందిన ప్రభుత్వ తెలుగు ఉపాధ్యాయుడు ఓంప్రకాశ్ బోచ్కర్ మాతృభాష ఖత్రీ. చిన్నప్పటి నుంచి తెలుగుపై ఇష్టం పెంచుకున్నారు. టీపీటీ, ఎంఏ, ఎంఫిల్ పూర్తి చేశారు. ప్రస్తుతం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పరిశోధన చేస్తున్నారు. జాతీయస్థాయి నెట్, రాష్ట్రస్థాయి సెట్ అర్హత సాధించారు. సాహిత్యాధ్యయనం, పద్యరచన, పద్యపఠనంలో ప్రత్యేకత, అష్టావధాన నిర్వహణ, భువన విజయం, సాహితీ, భాగవత ఆధ్యాత్మిక ఉపన్యాసాలు ఇస్తున్నారు. ఇప్పటి వరకు 500కు పైగా పద్యాలు రాశారు. శారదాంబ శతకం, సాయిప్రసాద్‌తో కలిసి సిద్ధేశ్వరా శతకం త్వరలో తీసుకురాబోతున్నారు. యశస్వినీ సాహితీ సమితిని స్థాపించి పాఠశాలల్లో కవితాగానాలు, సాహిత్య సమ్మేళనాలు, పద్య పఠన పోటీలు, కవితా దినోత్సవాలను నిర్వహిస్తున్నారు. ప్రముఖ సహస్రావధాని మాడుగుల నాగఫణిశర్మ చేతులమీదుగా ఉత్తమకవిగా పురస్కారాన్ని అందుకున్నారు.



ఆఫ్రీన్‌ను అభినందిస్తున్న ఆచార్య లింబాద్రి (దాచిన చిత్రం)

### ఆఫ్రీన్ అభినందనీయురాలు

కామారెడ్డి జిల్లా బాన్సువాడకు చెందిన సయ్యద్ లతీఫ్ కుమార్తె సయ్యద్ ఆఫ్రీన్ మాతృభాష ఉర్దూ. ఇంట్లో హిందీ, తెలుగు మాట్లాడుతారు. తెలుగుపై అభిమానంతో డిగ్రీలో ప్రత్యేక తెలుగు కోర్సుచేసి ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరాల్లో 100కు 100 మార్కులు సాధించారు. తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఎంఏ(తెలుగు) చేశారు. అందులో 1774 మార్కులు సాధించి కళాశాలస్థాయిలో ఉత్తమస్థానంలో నిలిచారు. వివిధ పత్రికల్లో భాష, కవుల రచనలు, సాహిత్యం, సామాజిక అంశాలపై ఇప్పటి వరకు రాసిన వ్యాసాలు 15 వరకు ప్రచురితమయ్యాయి. పీహెచ్‌డీ చేసేందుకు సన్నద్ధం అవుతున్నారు. తెలుగు అధ్యాపకురాలిగా స్థిరపడి, విద్యార్థులు భాషపై పట్టుసాధించేలా కృషి చేస్తానంటున్నారు. ఆఫ్రీన్ చదువులోనే కాకుండా సాహిత్యంలో రాణిస్తున్నారు. విజయవాడ మానస సాంస్కృతిక అకాడమీవారు గురజాడ స్మారక ప్రతిభా పురస్కారాన్ని అందజేశారు. 2016లో అప్పటి ఉపకులపతి పార్థసారథి, రిజిస్ట్రార్ ఆచార్య లింబాద్రి ప్రత్యేకంగా అభినందించారు.

### తెలుగు భాషా పీఠం ఏర్పాటుకు కృషి

తెలంగాణ విశ్వవిద్యాలయంలో తెలుగుభాషపై కార్యశాలలు, చర్చాగోష్ఠులు, జాతీయస్థాయి సదస్సులతో పాటు తెలంగాణ తెలుగుపై ప్రత్యేక చర్చావేదికను నిర్వహించాం. మనదైన భాష, యాసకు చెందిన పదకోశాల రూపకల్పనకు కృషిచేస్తున్నాం. పరిశోధనా విద్యార్థులకు గ్రామీణ ప్రాంతాల్లో తెలుగు అమలుపై క్షేత్రస్థాయి పర్యటన కార్యక్రమాన్ని చేపట్టాం. దక్షిణప్రాంగణంలో ఎంఏ తెలుగు విభాగం ఏర్పాటుకు అనుమతి ఉంది. తెలుగు భాషాపీఠం త్వరలో ప్రారంభిస్తాం. - ఆచార్య కనకయ్య, తెవివి పీఠాధిపతి

### 48 ఏళ్లుగా ఇందూరు భారతి సాహితీసేవ




చలిగిలి కవి సమ్మేళనంలో కవితాగానం చేస్తున్న జంటకవులు కందాళై రాఘవాచార్య, చందన్‌రావు (దాచిన చిత్రం)

జిల్లాకు చెందిన ఇందూరుభారతి, జాతీయ సాహిత్య పరిషత్, చేతనా సాహితీ, జనసంస్కృతి, పద్యభారతి, నవ యువత, హరిదా రచయితల సంఘం, భావనా సాహితీ వంటి సంస్థలు భాషా సాహితీసేవలో మమేకం అవుతున్నాయి. వీటిలో ఇందూరుభారతి 48 ఏళ్లుగా కొనసాగడం విశేషం. అప్పటి గిరిరాజ్ కళాశాల ఆంగ్ల ఉపన్యాసకులు కేసనగుర్తి వీరభద్రచారి, అధ్యాపకులు ఏ.సూర్యప్రకాశ్ తదితరులతో 1969 జనవరి 14 సంక్రాంతి రోజున ఇందూరుభారతి తెలుగు రచయితల సమాఖ్య స్థాపించారు. యువకవి సమ్మేళనాలు, చర్చాగోష్ఠులు, కార్యశాలలు, సాహితీ సదస్సులు నిర్వహిస్తున్నారు.

### శతక రచనలో తడపాకల్ విద్యార్థులు మేటి



విద్యార్థులను అభినందిస్తున్న గత నిజామాబాద్ పాలనాధికారిణి యోగితారాణా, సంయుక్త పాలనాధికారి రవీందర్‌రెడ్డి (దాచిన చిత్రం)

నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండలం తడపాకల్ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు పద్యధారణతో పాటు ఆటవెలది, తేటగీతిలో శతక పద్యాలను రాయడంలో తమ సత్తాచాటుకొంటున్నారు. తెలుగు ఉపాధ్యాయులు ప్రవీణ్ వీరిని ప్రోత్సహిస్తున్నారు. 2013 నుంచి ఇప్పటి వరకు సుమారు 125 మంది విద్యార్థులు నాలుగు పుస్తకాలను ఆవిష్కరించారు. 2013లో బాలకవి తరంగాలు, 2014లో చిగురుబాల శతకం, 2016లో బుడుత శతకం(దీన్ని డాక్టర్ సి.నారాయణ రెడ్డి ఆవిష్కరించడం విశేషం). 2017లో చిగురుకొమ్మ(వచన కవిత్వం) పుస్తకాలకు గత పాలనాధికారి యోగితారాణా ఆవిష్కరించారు. త్వరలో హరితహారం వచన కవిత్వ సంపుటిని తీసుకొస్తున్నారు.

### గుండె నిండా తెలుగు



ఆకాశవాణి కేంద్రంలో పద్యపఠనం చేస్తున్న గుండారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు (దాచిన చిత్రం)

**అమ్మమాట అమృతం..**
**అమ్మ మనసు అద్భుతం..**
**అమ్మలేని జీవితం రాత లేని కాగితం..**

..ఇలాంటి పదచిత్రాలతో నిజామాబాద్ గ్రామీణ మండలంలోని గుండారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తెలుగుపై తమ అభిమానాన్ని చాటుకొంటున్నారు. వందలాది శతక పద్యాలను ధారణ చేస్తూ, ప్రదర్శిస్తూ తెలుగు వెలుగులను పంచుతున్నారు. తెలుగు ఉపాధ్యాయులు కాసర్ల నరేశ్‌కుమార్ తదితర ఉపాధ్యాయులు వీరిని ప్రోత్సహిస్తున్నారు. ఇటీవలే నిజామాబాద్ ఆకాశవాణి ఎఫ్ఎం కేంద్రం ద్వారా తెలుగు పద్యాలను సుస్వరంగా అందించారు. ఎనిమిదో తరగతి విద్యార్థులు సారిక-120పద్యాలు, గంగాలక్ష్మి-110, హరిణి-100, పూజశ్రీ-96, సుచరిత-90, భావన-86 పద్యాలను ధారణ చేయడం ప్రత్యేకం. పద్యాలను పఠించడమే కాకుండా ఇప్పుడిప్పుడే ఆటవెలది ఛందస్సులో హరిణి, భావన, సుచరిత పద్యాలను రాస్తున్నారు.

### గుండెచప్పుడు నా తెలుగు

- వెంకటేశ్వర్లు, అధ్యాపకులు, నిజామాబాద్





గలగలపారే జలసవ్వడి నా తెలుగు
పురివిప్పిన మయూరీ నాట్యం..
వసంత కోకిల కూసే గానం..
ఉగాది స్ఫూర్తికి రూపం..
పచ్చని చిలుకల కిలకిలరావం..
అన్యాయంపై సమర శంఖారావం..
హంసవాహినీ వీణాగానం..
శివతాండవ ఢంకానాదం..
గుండెచప్పుడు నా తెలుగు
మాతృభాషలో మాట్లాడుదాం
తెలుగును నిరంతరంగా కాపాడుకుందాం

## అందమైన లిపితో ఉత్తమ ఫలితాలు

బ్రహ్మదేవుడు ఇచ్చిన చేతులతో
బ్రహ్మాండంగా రాయకుండా
యంత్రాల రాతలెందుకు..
నియంత్రణల తలరాతలెందుకు..
చేతిరాతల అందం
భూతలంలో ఏ రాతకూ లేదు..

అక్షరనృత్యహేల డాక్టర్ అయాచితం నటేశ్వరశర్మ, విశ్రాంత ప్రధానాచార్యులు, కామారెడ్డి



తెలుగుభాషకు లిపి శాశ్వత రూపం కల్పిస్తుంది. రాసిన అక్షరం శిలలపై శాసనమైంది. రాగిరేకులపై పద్యమైంది. తాటాకులపై చరిత్ర అయింది. లిపిలేని భాష గుండెలేని శరీరం వంటింది. ఎంత రాస్తే అంత గుర్తుంటుంది అనేది చదువుకు ప్రాథమిక సూత్రంగా పండితులు పేర్కొంటారు. అంతర్జాలం ప్రభావంతో కార్పొరేట్ విద్యావిధానం, సంగణక యంత్రాలపై పిల్లలకు అక్షరాభ్యాసం చేస్తున్నారు. చరవాణిలో తేలికగా అక్షరాలను వేగంగా ముద్రిస్తున్నారు. కానీ చేతితో రాయడం మరిచిపోతున్నారు. ఇటీవల మన జిల్లాలో పది, డిగ్రీ ఫలితాల్లో విద్యార్థులకు తక్కువ ఫలితాలు రావడానికి తల్లిభాష తెలుగు కారణం కావడం బాధాకరం. అందమైన చేతిరాత దేవుడెరుగు..అక్షరదోషాలు లేకుండా మూడుగంటల పాటు జరిగే పరీక్షను రాసేందుకు ఓపిక లేకుండా పోతోంది.

#### మరి ఏంచేయాలి..!

ప్రాథమికస్థాయి నుంచి చేతిరాత సాధన అమలు పక్కాగా చేయాలి. గతంలో పలకపై బలపంతో అక్షరాలను దిద్దడం మంచి ఫలితాలు ఇచ్చింది. పుస్తకాల్లో ముద్రించిన వర్ణమాలపైనే కాకుండా ఉపాధ్యాయుడే అక్షరాలను రాయించాలి. అధికారుల పర్యవేక్షణ ముఖ్యం. ప్రభుత్వం, స్వచ్ఛంద, సాహితీసంస్థలు అందమైన అక్షరాల వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తూ ప్రోత్సహించాలి. తరగతిగదిలో విద్యార్థులు సరిగా విని మననం చేసుకుని రాస్తే బాగుంటుంది. నిఘంటువులు ఉపయోగించాలి. ప్రముఖ కవుల రచనలు పఠించాలి. రాతనైపుణ్యంతోనే జీవితంలో ఉత్తమ ఫలితాలు సొంతం అవుతాయి. చేతిరాత బాగుంటే తలరాత బాగుంటుందనేది వాస్తవం.

# వినోదం.. విపరీతం...

- దూరమవుతున్న నిద్ర
- బాలల్లో పెరుగుతున్న అనారోగ్య సమస్యలు



## నేటి నిద్ర రేపటికి వాయిదా

మనిషి సగటున 10 గంటలు నిద్రపోవాలి. కనీసం 8 గంటల నిద్ర ఆవసరం. ఇది వైద్యులు సూచించే మాట. ప్రస్తుతం ఈ రోజు నిద్రలేచి మళ్లీ రేపటి రోజు నిద్రపోతున్నారు. రాత్రి 11 గంటల నుంచి 1 గంట వరకు మెలకువతో ఉండే వారి సంఖ్య పెరిగిపోయింది. ఇందుకు ఎన్నో కారణాలు ఉన్నాయి. గతంలో విద్యుత్తు సరఫరా సక్రమంగా, అసలు లేని రోజుల్లో సాయంకాలం ఆరు గంటల వరకు భోజనం చేసి ఏడు గంటల వరకు నిద్రపోయేవారు. ఉదయం ఐదు గంటలకు లేచి ఆరోజును ప్రారంభించేవారు. ఇప్పుడు అలా కాదు. ఉదయం 8 గంటలకు నిద్రలేచి మరుసటి రోజు తెల్లవారు జామున నిద్రపోతున్నారు. నిద్ర ఆలస్యం కావాడానికి గల కారణాలు అనేకం.






## 4జీ... ఎంత ఆసక్తో...

4జీ అంతర్జాల సేవలు అందుబాటులోకి రావడంతో డిమాండు పెరిగింది. ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు, సాయంత్రం 8 నుంచి తెల్లవారే వరకు వాట్సఅప్‌లో చాటింగ్ వీడియోలు, ఇతర సమాచారాలు జారవేసుకుంటున్నారు. ఈ ఛాటింగ్‌లో కొత్త స్నేహితులను పరిచయం చేసుకుంటున్నారు. ఇతర వ్యవహారాలను నడిపేవారున్నారు. తన అనుభూతులు, అభిప్రాయాలు, నచ్చిన చిత్రాలను ఇందులో పొందుపరుస్తున్నారు. ఛాటింగ్ నిత్యకృత్యంగా మారింది.

4జీ అంతర్జాలం ఆసక్తిని బాగా పెంచాయి. వాట్సఅప్ హాట్సాప్‌గా మారింది. నిద్రపోయే వరకు చేతిలో చరవాణి అపురూప పరికరమైంది. ఆండ్రాయిడ్ శరీరంలో భాగమైంది. జేబులో డబ్బులు అంతర్జాలం కోసం ఖర్చు చేస్తున్నారు. పాట దగ్గర నుంచి కేక వరకు అక్కడ ఇక్కడ అనకుండా అంతర్జాలాన్ని వినయోగిస్తూనే ఉన్నారు. జిల్లాలో వినియోగదారులకు అనుగుణంగా ఆయా నెట్ వర్క్‌లు 4జీ సేవలు అందిస్తున్నాయి. దీంతో జిల్లాలో అంతర్జాల వినియోగం పెరిగిపోయి నిద్రకు దూరమవుతున్న జనాల సంఖ్య ఎక్కువవుతోంది. జిల్లాలో 9.72 లక్షల జనాభా ఉంది. అందులో పట్టణ ప్రాంతాల్లో 1.23 లక్షలు, గ్రామాల్లో 8.49 లక్షల మంది జనాభా ఉన్నారు. అందులో 2 లక్షల వరకు విద్యార్థులు ఉన్నారు. ప్రతి కుటుంబంలో ఎంత మంది ఉంటే అందరికి సెల్‌ఫోన్లు, టీవీలు అందుబాటులో ఉంటున్నాయి. ఇటీవల నిర్వహిస్తున్న వైద్య శిబిరాల్లో నిద్రలేమితో వస్తున్న ఆరోగ్య సమస్యలు అధికంగా వస్తున్నాయి. రక్తపోటు, ఎసిడిటీ, మెంటల్‌టెన్షన్, తదితర ఆరోగ్య సమస్యలు అధికంగా వస్తున్నాయి.

న్యూస్‌టుడే, ఎల్లారెడ్డి

## చరవాణి ప్రియం...

నేటి కాలంలో చేతిలో చరవాణి కనిపించడం అరుదుగా మారింది. రోజుకు కనీసం అర గంట నుంచి 8 గంటల వరకు చరవాణిలో మాట్లాడుతున్నారు. సాంకేతిక పరిజ్ఞానం పెరిగి పోవడంతో చరవాణితో చరవాణిని ఆధారం చేసుకుంటున్నారు. మనిషికి బోరుకొట్టిందంటే జేబులో చేయిపెట్టి చరవాణికి పనిచేబుతున్నారు. ఆయా నెట్‌వర్క్ కంపనీలు కొందరు ఉచితం అంటే మరికొందరు నిమిషానికి రూ. 10 పైసలు అంటు మంచి అఫర్లను అందుబాటులోకి తెస్తున్నాయి. దీనితో సెల్ ఫోన్ వినియోగం అధికమైంది. దీంతో పాటు చరవాణిలో ఉన్న గెమ్‌లు మనిషి నిద్రను మింగుతున్నాయి. నిద్రపట్టనపుడు అధికంగా సెల్‌ఫోన్‌లను వినియోగిస్తున్నారు. ఒక్కనిమిషం ఖాలీగా ఉన్న చరవాణిని వాడుతున్నారు. ముఖ్యంగా పిల్లలు సైతం అధికంగా అలవాటు పడుతున్నారు. అండ్రాయిడ్ వచ్చిన నాటి నుండి చరవాణికి మరింత ప్రాధన్యం పెరిగింది.




## వీడియోగేమ్స్

పిల్లలు, పెద్దలకు వీడియో గేమ్స్ ప్రియంగా మారాయి. ఆవకాశం దొరికినపుడు నిద్రను వదులుకొని ఆడేవారు అధికంగా ఉన్నారు. ప్రస్తుతం వేలాది గేమ్స్ అందుబాటులో ఉన్నాయి. అంతేకాకుండా అంతర్జాలంలో సరికొత్త ఆటలు పొందుపరుస్తున్నారు. ఇంట్లో పెద్దలు లేని సమయంలో పిల్లలు అధిక సమయం వీడియో గేమ్స్‌తో గడుపుతున్నారు. రాత్రి వేళల్లో కూడా వినియోగించే వారి సంఖ్య ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా గేమ్‌లను పట్టుదలతో ఆడటం వల్ల రాత్రి సమయం ఇట్టేగడిచిపోతుంది. దీని వల్ల దుష్ప్రభావాలు ఉన్నాయి.



## టీవీ తక్కువేం కాదు..

ప్రతి ఇంట్లో టీవీలు ఉన్నాయి. నిద్రను దూరం చేయడంలో వాటి పాత్ర ఘనీయంగా ఉంది. పోటీ ప్రపంచంలో ఆయా కార్యక్రమాలను ఆకట్టుకునేందుకు పోటీ పడుతున్నాయి. వంటలు మొదలుకొని ఆరోగ్యం వరకు ప్రేక్షకులను ఆకట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. వార్తలు, ధారావాహికలు, హాస్యం, తదితర ఆంశాలను తిలకిస్తున్నారు. ఆర్ధరాత్రి దాటేవరకు టీవీ చూసే వారి సంఖ్య అధికమైంది. సామాన్యుల నిద్రకు ముఖ్యంగా మహిళల నిద్రకు టీవీ భంగం కలిగిస్తుంది.



## పెరుగుతున్న ఒత్తిడి

ప్రతి మనిషి తన పనిలో ఏదో ఒక రకంగా ఒత్తిడి ఎదుర్కొంటున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు విధులను నిర్వహించి ఇంటికి వెళ్లగానే కంప్యూటర్, చాటింగ్, సెల్‌ఫోన్, వీడియోగేమ్, ఎస్ఎంఎస్, టీవీ, సినిమా తదితర వాటిపై దృష్టి సారిస్తున్నారు. ఉపశమనం పొందేందుకు ఇవి దోహదపడుతున్నాయి. దీంతో వీటికి ఎక్కవ ప్రాధాన్యతనిస్తున్నారు. ఫలితంగా నిద్రకు దూరమవుతున్నారు.



### చాలా ఉపయోగంగా ఉంది : రాకేష్, విద్యార్థి



ప్రస్తుతం వస్తున్న 4జీ సేవల వల్ల మాకు ఎంతగానో ఉపయోగం ఉంది. అన్ని రకాల అప్స్ అందుబాటులో ఉంటున్నాయి. చదువుకు, సందేహాలకు అంతర్జాలంలో వెతుక్కోవడం సులభంగా మారింది.

### అనారోగ్య సమస్యలు: డాక్టర్ రవీందర్‌గౌడ్



మనిషి సరిపోను నిద్రపోతే ఏలాంటి అనారోగ్యాలు దరిచేరవు. నిద్రలేమి వల్ల శారీరక, మానసిక సమస్యలు ఉత్పన్నమవుతాయి. ఈ ప్రభావం జీవనంపై పడుతుంది. కుటుంబాలు, సహచరులు ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ప్రతి పరిజ్ఞానాన్ని వాడుకలో శ్రుతిమించకుండా చూసుకోవాలి. ముఖ్యంగా నిద్రలేమి వల్ల చురుకుదనం కొల్పోవాల్సి వస్తుంది. ముఖ్యంగా శరీరంలో అవయవాలపై ప్రభావం పడుతుంది. ఈవిషయాన్ని ప్రతి ఒక్క సెల్‌ఫోన్ వినియోగదారుడు గమనించాలి.

### పిల్లలు ఆటల్లో మునుగుతున్నారు. లావణ్య, గృహిణి



పిల్లలు సెల్‌ఫోన్‌లు చూస్తే చాలు వాటితో బిజీగా మారుతున్నారు. అందులోని ఆటలను ఆడుతూ దృష్టి లోపం బారిన పడుతున్నారు. సెల్‌వద్దంటే మారం చేస్తున్నారు. ఇలా సెల్‌వల్ల విద్యార్థులు, చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారు.

# మహనీయుల ఆశయ సాధనకు కృషి

**వెల్మల్(నందిపేట్), న్యూస్‌టుడే:** మహనీయులు అంబేడ్కర్, జగ్జీవన్‌రామ్‌ల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ అన్నారు. నందిపేట్ మండలం వెల్మల్ గ్రామంలో సోమవారం ఆయన అంబేడ్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాల ఆవిష్కరణలో పాల్గొన్నారు. అనంతరం బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ...అంబేడ్కర్ రాజ్యాంగాన్ని రాసి హక్కులు కల్పిస్తే జగ్జీవన్‌రామ్ దానిని అమలు చేస్తూ దళితులకు ఎంతో మేలు చేశారన్నారు. వారు కలలుగన్న సమాజం కోసం పాలకులు కృషి చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో దళితులకు రక్షణ లేకుండా పోయిందని, గత మూడు సంవత్సరాల్లో వందల మంది దళితులపై అత్యాచారాలు, హత్యలు జరిగాయని, అయినా నిందితులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విచారకరమన్నారు. హత్యలను ప్రమాదాలుగా చిత్రీకరిస్తూ నిందితులను తప్పించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. మంత్రివర్గంలో దళితులకు చోటు కల్పించకపోవడం బాధాకరమన్నారు. తక్కువ శాతం ఉన్న ప్రజలకు అందలం ఎక్కిస్తూ 15శాతం ఉన్న దళితులను దూరంగా నెట్టివేయడం సరికాదన్నారు. ఇకనైనా పాలకులు ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి కృషి చేయాలన్నారు. తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి రాజారాంయాదవ్ మాట్లాడుతూ దేశ జనాభాలో సగమైన మహిళల హక్కుల కోసం అంబేడ్కర్ ఎంతో కృషి చేశారని, వారికి ఆస్తి, ఇతర హక్కులు కల్పించారన్నారు. సర్పంచి దొబ్బల రాజు, ఉప సర్పంచి వన్నెల్‌దాస్ శేఖర్, ఎంఆర్‌పీఎస్ నాయకులు రమేష్, మైలారం బాలు, సరికెల పోశెట్టి, కలిగోట్ సంతోష్, స్థానిక నాయకులు దొబ్బల సంతోష్, మహిమూద్, సాయన్న, దినేష్ తదితరులు పాల్గొన్నారు.



వెల్మల్‌లో విగ్రహాలను ఆవిష్కరిస్తున్న మందకృష్ణ మాదిగ, రాజారాం యాదవ్



## పెరుగుతున్న ఎస్సారెస్పీ నీటిమట్టం

**పోచంపాడ్, (మెండోరా) :** శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నీటిమట్టం రోజురోజుకు పెరుగుతున్నట్లు ప్రాజెక్టు డీఈ జగదీష్ తెలిపారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా ప్రాజెక్టులోకి 12 వేల క్యూసెక్కుల వరకు వరద నీరు వస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1091 అడుగులు కాగా సోమవారం సాయంత్రానికి 1069.90 అడుగులు ఉందన్నారు. ప్రాజెక్టులో ప్రస్తుత నీటి నిల్వ 28.682 టీఎంసీలు. పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 90 టీఎంసీలు. గతేడాది ఇదేరోజు ప్రాజెక్టులో నీటిమట్టం 1073.70 అడుగులు(36.741 టీఎంసీలు) ఉండేదని ఆయన పేర్కొన్నారు. ఈ సంవత్సరం బాబ్లీ గేట్లు తెరుచుకున్నప్పటి (జూన్ 1) నుంచి నిన్నటి (ఆగస్టు 28)వరకు ప్రాజెక్టులోకి 20.401 టీఎంసీల వరద నీరు వచ్చి చేరిందని ఆయన వెల్లడించారు.



# అప్రమత్తంగా ఉంటే అంతా ప్రమోదమే

బీర్కూర్, న్యూస్‌టుడే:



**వర్షాలు అనుకున్న దానికంటే ఆలస్యంగా కురిసినా.. రైతులకు సానుకూలంగా ఉన్నాయి..ఖరీఫ్‌లో జిల్లాలో 3.70 లక్షల హెక్టార్లలో రైతులు వివిధ రకాల పంటలను సాగు చేశారు. జిల్లా వ్యాప్తంగా 2.50 లక్షల మంది రైతులున్నారు. ఎక్కువగా వరి, చెరకు, మొక్క జొన్న, పప్పుదినుసులు సాగు చేస్తున్నారు. ఇదే సమయంలో రైతులకు తీరిక లేకుండా పని ఉంటుంది. ఉదయం నుంచి రాత్రి వరకు పొలంలో ఏదో ఒకపని చేస్తూనే ఉండాలి.**

## ● వర్షాకాలంలో పొంచి ఉన్న ప్రమాదాలు ● జాగ్రత్తలతోనే అధిగమించవచ్చు

సాధారణంగా ఇతర కాలాలతో పోల్చుకుంటే వర్షాకాలంలోనే రైతులకు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఏ మాత్రం నిర్లక్ష్యంగా ఉన్నా ప్రాణాల మీదకొస్తుంది. మోటార్ల వద్ద విద్యుత్ ప్రమాదాలు జరుగుతున్నాయి. . విద్యుత్ తీగలు కాటేస్తాయి..అనుకోకుండా పాములు ప్రాణాలు తీస్తాయి...పురుగు మందులు ఊపిరి ఆగిపోయేలా చేస్తాయి... పిడుగులు కబళిస్తాయి.. ఇలా ఎన్నో రకాల ప్రమాదాలు అన్నదాతలకు పొంచి ఉంటాయి. వీటిన్నింటికీ తక్షణ విరుగుడు అప్రమత్తంగా ఉండడమేనని అధికారులు చెబుతున్నారు. ఏమాత్రం ఎమరుపాటుగా ఉన్నా ఏదో ఒక ఇబ్బంది కలిగించే అవకాశం ఉటుంది. రైతులకు పొంచి ఉన్న ప్రమాదాలు, అందుకు తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలను వివరిస్తూ 'న్యూస్‌టుడే' అందిస్తున్న కథనం



వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన సమయాల్లో అనుకోకుండా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం మొదలవుతుంది. అలాంటప్పుడు రైతులు, కూలీలు తడవకుండా ఉండేందుకు చెట్లకిందకు పరుగులు తీస్తారు.

### పిడుగులు పడుతాయి..

ఇలాంటి సమయాల్లో పిడుగులు పడే అవకాశం ఉంటుంది. ఏటా జిల్లాలో పదుల సంఖ్యలో రైతులు మరణిస్తున్నారు. మనుషులతో పాటు ఎద్దులు, ఇతర జంతువులు సైతం మృత్యువాత పడుతున్నాయి.

**ఉదా:** రెండేళ్ల క్రితం బీర్కూర్ శివారులోని గ్రైపీర్ల వద్ద పొలం దున్నతున్న ట్రాక్టర్ డ్రైవర్, మరో యువకుడు వర్షం పడుతుందని చెట్ల కిందకు వెళ్లడంతో వారిపై పిడుగు పడి ఇద్దరు మృతి చెందారు.



బీర్కూర్ శివారులో చెట్టుపై పిడుగు పడి ఇద్దరు యువకులు మృతి (దాచినచిత్రం)

### పాములు ప్రాణాలు తీస్తున్నాయి



వ్యవసాయ పనులకెళ్లిన సందర్భాల్లో పాములు, తేళ్లు వంటి విష పురుగులతో ప్రమాదాలు ఎక్కువగానే జరుగుతుంటాయి. కలుపు తీసే సమయంలో, గట్ల మీద నుంచి వెళ్లినప్పుడు అవి కాటేసే ప్రమాదం ఉంటుంది. జాగ్రత్తగా గమనిస్తూ పని చేసుకోవాలి. ఒకవేళ ఏదైనా కాటు వేసినట్లు అనుమానం వస్తే నాటు వైద్యాన్ని నమ్మకుండా సమీపంలోని ఆస్పత్రులకు తీసుకు వెళ్లాలి. ఈ సమయాల్లో 108 వాహనం ఉపయోగించుకోవాలి. పొలాల నుంచి రహదారి మీదకు వీలైనంత తొందరగా కాటుకు గురైన వారిని తీసుకురావాలి

### సకాలంలో వైద్యం అందించాలి

**సత్యనారాయణ – సీహెచ్‌వో, బీర్కూర్**



వర్షాకాలంలో సాధారణంగా ఉరుములు మెరుపుల సమయంలో ఎత్తయిన ప్రదేశాల పక్కన, తేమ, పచ్చని చెట్లకింద ఉండకూడదు. ఈ సమయంలో చరవాణి అసలు వాడకూడదు. ముఖ్యంగా విద్యుత్తును గ్రహించే వస్తువులకు దూరంగా ఉండాలి. భూమిపై పడుకోవాలి లేదా కూర్చోవాలి. అయితే పిడుగు పాటుకు గురైన వ్యక్తి స్పృహ కోల్పోతారు. శరీరం సహకరించక పోవడంతో ప్రాథమిక చికిత్స చేయడానికి అవకాశం చాలా తక్కువ. బాధితులకు ధైర్యం ఇవ్వాలి. ఆలస్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించి సకాలంలో వైద్యం అందించాలి.

### పురుగు మందులతో నిర్లక్ష్యం వద్దు






పంటలకు ఆది నుంచే తెగుళ్ల సర్వసాధారణం. రైతులు పంట రక్షణ కోసం పురుగు మందులు పిచికారీ చేస్తుంటారు. ఈ సమయంలోనూ రైతులు అప్రమత్తంగా ఉండాలి. ఏమాత్రం నిర్లక్షం వహించినా ప్రాణాలమీదకొస్తుంది. పురుగు మందుల పిచికారీ సమయంలో ముఖానికి వస్త్రం కట్టుకోవాలి. రసాయనాలు నోటివద్దకు వెళ్లకుండా జాగ్రత్త వహించాలి.

### పిచికారీలో జాగ్రత్త అవసరం

**కమల- వ్యవసాయాధికారిణి, బీర్కూర్**



రైతులు గాలికి వ్యతిరేక దిశలో మందులు పిచికారీ చేయకూడదు. శరీరాన్ని కప్పి ఉంచేలా వస్త్రాలు ధరించాలి. ఎరువు రంగు సింబల్ ఉన్న మందు అత్యంత ప్రమాదకరమైందని గుర్తించాలి. ఈ సమయంలో రైతుల చేతులకు తొడుగులు ఉపయోగించాలి. ముక్కు, నోరుకు మాస్క్ వాడాలి. పిచికారీ తర్వాత డబ్బాలను గోరు వెచ్చని నీటితో శుభ్రం చేయాలి.. చేతులను శుభ్రం చేసుకోవాలి.



విద్యుదాఘాతానికి గురై మృతి చెందిన రైతు (పాతచిత్రం)

### విద్యుత్తుతోనూ సమస్యలు...

ఇటీవల కాలంలో తెగిన విద్యుత్తు తీగలకు తగిలి పశువులు మృత్యువాత పడుతున్నాయి. అలాగే మనుషులకు అదే పరిస్థితి ఎదురవుతోంది. ఈదురు గాలులకు తీగలు తెగిపోవడంతో పొలాలకు వెళ్లే రైతులకు ప్రమాదాలు జరుగుతున్నాయి. చీకట్లో వెళ్లాల్సి వస్తే కాళ్లకు చెప్పులు చేతిలో టార్చిలైట్ తప్పనిసరిగా ఉండాలి.

**ఉదా:** నస్రుల్లాబాద్ మండల కేంద్రం శివారులో రెండు నెలల క్రితం 14 ఏళ్ల బాలుడు గొర్రెలు మేత మేపేందుకు పొలాల్లోకి వెళుతున్నపుడు తెగిపడిన ఉన్న విద్యుత్ తీగలను చూసుకోకుండా అడుగు వేయడంతో విద్యుదాఘాతానికి గురై మృతి చెందారు.

### మోటార్లు.. స్టార్టర్లు తడవొద్దు



చాలా మంది రైతులు వ్యవసాయ క్షేత్రాల్లో మోటార్లు, స్టార్టర్లలో ఎలాంటి రక్షణ కవచాలు ఏర్పాటు చేయటం లేదు. మామూలుగానే వదిలేస్తారు. ఎండాకాలంలో అయితే ఏమికాదు. కాని వర్షాకాలంలో మాత్రం ఇది చాలా ప్రమాదకరం. వర్షపు నీరు వాటిల్లోకి చేరుతుంది. ఇలాంటి సందర్భంలో మోటార్లకు విద్యుత్తు ప్రసరించే అవకాశం ఉంటుంది. ఆ ముప్పు స్టార్టర్లకు తప్పదు. ఇలాంటి సమయంలో రైతులు వాటిని పట్టుకుంటే విద్యుదాఘాతం రావచ్చు.

**ఉదా:** బీర్కూర్ మండలంలోని బరంగెడ్గి గ్రామంలో ఏడాది క్రితం మోటార్, స్టార్టర్లలో విద్యుత్ సమస్య తతెత్తడంతో విద్యుదాఘాతానికి గురై రైతు మరణించారు.

### అప్రమత్తంగా ఉండాలి

**బుజ్జిబాబు – ట్రాన్స్‌కో ఏఈ, బీర్కూర్**



ఏ కాలంలోనైనా విద్యుత్తు మోటార్లు, స్టార్టర్లు తడవకుండా చూసుకోవాలి. వాటికి పైకప్పు ఉండేలా జాగ్రత్త పడాలి. తడిసినట్లు అనుమానం వచ్చిన వెంటనే చేతితో తాకరాదు. పూర్తిగా ఎండిపోయే దాకా ఆగాలి. రైతులు తప్పనిసరిగా తమ దగ్గర ఒక టెస్టర్‌ను అందుబాటులో ఉంచుకోవాలి. అనుమానం వస్తే మోటారును బాడీకి, స్టార్టరుపై భాగంలో పరీక్షించి చూడాలి. ఏమైనా మరమ్మతులుంటే సొంతంగా చేసుకోకుండా నిపుణులను ఆశ్రయించడం మేలు.

# లక్ష్య సాధనకు ప్రత్యేకాధికారులు దృష్టి సారించాలి

## ● పాలనాధికారి సత్యనారాయణ

**కామారెడ్డి, న్యూస్‌టుడే:** హరితహారం కార్యక్రమంలో భాగంగా ప్రత్యేకాధికారులకు తమకు కేటాయించిన లక్ష్యాన్ని నిర్ధేశించిన సమయంలోగా వందశాతం పూర్తి చేయాలని జిల్లా పాలనాధికారి సత్యనారాయణ ఆదేశించారు. సోమవారం సాయంత్రం జనహిత సమావేశ మందిరంలో ఆయా శాఖల జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించి మాట్లాడారు. మొక్కలను కచ్చితంగా నాటి జియోట్యాగింగ్ చేయించాలన్నారు. అక్టోబరు 2 నాటికి జిల్లాను బహిరంగ మల విసర్జన రహిత జిల్లాగా ప్రకటింపజేసేందుకు అన్ని శాఖల అధికారులు కృషి చేయాలన్నారు. జనహిత సమీకృత ఫిర్యాదుల విభాగంలో వస్తున్న వినతులపై తక్షణం స్పందించి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. అనంతరం పలువురికి ఆరోగ్యశ్రీకార్డులు పంపిణీ చేశారు. ఇటీవల రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉద్యోగిగా అవార్డు అందుకున్న గంగయ్యను పాలనాధికారి సన్మానించారు. సమావేశంలో జేసీ సత్తయ్య, ప్రణాళిక అధికారి శ్రీనివాస్, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న పాలనాధికారి సత్యనారాయణ

### అలసత్వం వహించొద్దు

**కామారెడ్డి, న్యూస్‌టుడే:** హరితహారం, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, అభివృద్ధి పనుల విషయంలో అలసత్వం వహించొద్దని జిల్లా పాలనాధికారి సత్యనారాయణ ఆయా మండలాల అధికారులకు సూచించారు. సోమవారం సాయంత్రం ఆయన జిల్లాలోని ఆయా మండలాల అధికారులతో వీసీలో సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో పర్యవేక్షణ చేయాలన్నారు. ఇందులో సంయుక్త పాలనాధికారి సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

### మూడు చక్రాల సైకిళ్ల పంపిణీ

**కామారెడ్డి, న్యూస్‌టుడే:** దివ్యాంగులకు జిల్లా సంయుక్త పాలనాధికారి సత్తయ్య సోమవారం మూడు చక్రాల సైకిళ్లను పంపిణీ చేశారు. పాలనాధికారి కార్యాలయంలో వీటిని అర్హులైన దివ్యాంగులకు అందించారు. జిల్లా వికలాంగుల, స్త్రీ,శిశు సంక్షేమాధికారి రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సెర్ఫ్ ఉద్యోగుల నిరసన

**కామారెడ్డి గ్రామీణం, న్యూస్‌టుడే:** జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట అర్ధనగ్నంగా మోకాళ్లపై నిలబడి సెర్ఫ్ ఉద్యోగులు నిరసన తెలిపారు. సమస్యలు పరిష్కరించాలనే డిమాండ్‌తో వారు చేపట్టిన సమ్మె సోమవారంతో 13వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ... మండల సమాఖ్య సిబ్బంది సెర్ఫ్‌లో లేరని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. సెర్ఫ్ సీఈవో న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు అనిల, లత, రాధిక, రాజేందర్, సాయిలు, లక్ష్మణ్, రమేష్, యశ్వంత్, నరేష్, స్వాతి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అర్ధనగ్నంగా మోకాళ్లపై నిలబడి నిరసన తెలుపుతున్న సెర్ఫ్ ఉద్యోగులు

**Junior Inter**

# STUDY PLAN

**Physics**

Every student who wants to study Physics seriously, must collect and revise frequently all the basic formulae with detailed description along with related units from all the chapters (Follow the prescribed text book for this task.) Don't forget that text book reading is mandatory. Keenly go through every paragraph of each chapter/ subtopic.

ప్రతిభ

# To get a glamourous score...

### *How to avoid Physics-O-Phobia?*

*Physics cannot exist without the continuous and compulsory support of Mathematics. Mathematics is the back bone of Physics. A student who wants to get a glamourous score (especially in competitive exams like IIT-JEE, NEET, AIIMS, JIPMER, EAMCET etc.,) in Physics, must have thorough working knowledge of school level Mathematics. The algebra, the trigonometry, the geometry and elementary ideas from calculus are much needed. Have good grip over the mathematical formulae from the above said topics to avoid, physics-O-Phobia. Finally remember "Mathematics is the Language of Physics."*

- Go through solved examples, Summary and points to ponder (given at the end of each chapter.)
- For answering objective questions in Physics successfully and rapidly in various competitive exams, every student must have sound knowledge in following areas: Angles, directions, conversion of units, ratios (percentage of changes) and hand rules (Right hand rule & left hand rule). Derivatives & integrals.
- Work seriously on various graphs related to the chapters (Chapters 3, 5, 8, 10, 12, 13 & 14 from Text book).
- Concentrate on Universal Formulae like,

 i) $F_{net} = ma$ ii) $C_p - C_v = R$ iii) $\Delta U = n.C_v.\Delta T$

 iv) $PV = nTR$ v) $\frac{C_p}{C_v} = r$ vi) $\Delta Q = \Delta U + \Delta W$
- For fast calculations while answering objective questions it is worth remembering various physical constants in a easy way.

**Ex:** 1) $G = 6.67 \times 10^{-11}$ $Nm^2\ Kg^{-2}$

2) $R = \frac{25}{3}$ $J\ mol^{-1}\ k^{-1} = 2\ Cal\ mol^{-1}\ k^{-1}$

3) Wien's Constant, $b = 2.9 \times 10^{-3}$ m.k

4) Stefan's Constant

$\sigma = 5.67 \times 10^{-8}\ Wm^{-2}\ K^{-4}$

★ Every student who wants useful result in competitive exams must concentrate more on the following chapters:

1. Motion in a straight line (Chapter 3)
2. Motion in a plane (Chapter 4)
3. Laws of motion (Chapter 5)
4. Work, Energy and power (Chapter 6)

*Core chapters in Physics* (chapters 1–4)

5. System of particles and Rotational motion (Chapter 7)
6. Oscillations (Chapter 8)
7. Thermodynamics (Chapter 13)

★ One must have good grip on vectors (Addition, Resolution, Scalar multiplication with a vector, Dot Product & cross product).

### First year chapters linked with Second year chapters

- Oscillations (Linked with Waves, Wave optics & Electromagnetic Waves of Second Year).
- Motion in straight line, Motion in a plane, Work Energy & Power are core chapters which are connected to second year topics like motion of charged particle through electric, magnetic fields & their combined fields.
- Thermodynamics, Thermal expansion of Gases & kinetic theory are chemistry overlapped chapters (one shot two birds!!)

**Some useful tips for competitive exams:**

- Don't neglect the chapter like physical World, units & Measurements, Kinetic Theory.



★ From the chapter "Physical World," questions on fundamental forces of nature, contribution of Indian Scientists (Sir C.V.Raman, S.Chandra Sekhar, J.C.Bose, S.N.Saha, S.N.Bose, H.J.Bhabha) are expected.

**Ex.** 1. The correct ascending order of fundamental forces of nature is - (To answer this remember GWESi: Gravitational Force, Weak nuclear Force, Electromagnetic Force & Strong Nuclear Force is increasing order).

2. The discovery of C.V.Raman is "in the field of inelastic scattering of light by molecules of a medium (Raman effect)."

★ Concentrate on link between technology & Physics (Table 1.2 in page No. 7 of I Year Text Book July, 2017 edition).

3. Relative strengths of fundamental forces of nature is $10^{-39}$, $10^{-13}$, $10^{-2}$, $10^{0}$ (ascending order).

4. Conservation laws are applicable for physical quantities which are scalars as well as vectors.

★ Practice the numerical problems involving most important Laws of conservation of mass, moles, energy, linear momentum, angular momentum, electric charge.

★ Plane angle $(\theta) = \frac{\text{arc length}}{\text{radius}}$

★ Solid angle $(\Omega)$

$= \frac{\text{intercepted area by a curved surface}}{(\text{radius})^2}$

**Ex:** The solid angle subtended by the curved surface of a hemi-sphere at the centre of its circular cross-section is

$$\frac{\frac{1}{2} \times 4\Pi r^2}{r^2} = 2\ \Pi \text{ Steradian.}$$

★ Concentrate on accuracy & precision (Both are NOT related to each other. Be Careful!!)

★ In calculating the errors in series combination of two springs, use the formula


$$\frac{1}{K} = \frac{1}{K_1} + \frac{1}{K_2} \Rightarrow \frac{\Delta K}{K^2} = \frac{\Delta K_1}{K_1^2} + \frac{\Delta K_2}{K_2^2}$$

(obtained by differentiation).


(This method can be extended to two capacitors in series, two resistors in parallel, two thin lenses in contact which are covered in second year chapters).

★ For all uniform motions i.e., with uniform speed or uniform velocity, use the formula S = tv.

★ For an object which is speeding up,




★ For an object which is slowing down




★ When a body starts from rest and moves with uniform acceleration, it will always speed up in the direction of acceleration and its path will be a straight line.

★ In the formulae such as

$S = Vt + \frac{1}{2}at^2$, 'S' is NOT distance travelled but it is displacement suffered by the body. Misunderstanding of this is a source of many possible mistakes.

★ Falling is easier than rising. This makes many vertically projected up body problems easy.

★ When a body moves along a straight line with uniform acceleration (a), the difference between the displacements during successive seconds will always have a magnitude 'a'.

★ If two objects 'A' & 'B' with an initial separation 'D', moving in mutual perpendicular directions with velocities $V_A$ & $V_B$ respectively then

1) if 'A' moves towards 'B', then the closest distance of their approach is,

$$d = \frac{D \times V_B}{\sqrt{V_A^2 + V_B^2}}$$

2) if 'B' moves towards 'A', then the closest distance of their approach is,

$$d = \frac{D \times V_A}{\sqrt{V_A^2 + V_B^2}}$$

★ In non-uniform circular motion, rate of change of speed gives the tangential acceleration

$\left(a_t = \frac{dv}{dt}\right)$ and rate of change of velocity gives the total acceleration which is the vector sum of the tangential and normal accelerations.

★ To remember which is a conservative force & which field is a conservative field use the memory links:

1) GEMS are conservative forces (Gravitational Force, Electric Force, Magnetic Force & Spring Force are conservative forces).


2) GEM is conservative field (Gravitational Field, Electric Field & Magnetic Field are Conservative Fields).

3) GEM forces are field forces (forces which require no physical contact)

★ Other forces between collection of atoms or molecules where physical contact is necessary are friction, normal force, tension, compression, buoyancy force & viscous force.

★ Non-conservative forces are friction, air resistance & viscous drag.

★ Tension is a force exerted by a string or rope or wire on a body that is tied to its end. Observe the diagram and notice that tension always pulls a body and never pushes.




★ Condition of equilibrium (both static & dynamic), $\Sigma F = 0$.

★ If an object is on the verge of option (i.e. about to move) maximum force of friction is involved & use $f_{max} = \mu_S.N$, remember normal contact Force 'N' need NOT be equal to weight of object.

★ When a block is on a rough horizontal surface and we apply a horizontal force on it to move pulling and pushing need the same force.

### Expected Chapter wise Weightage for I.P.E (2017-18)

| Name of the Chapter | VSAQ (2 Marks each) | SAQ (4 Marks each) | LAQ (8 Marks each) |
|---|---|---|---|
| 1. Physical World | 1 | - | - |
| 2. Units and Measurements | 1 | - | - |
| 3. Motion in a straight line | 1 (or) | 1 | - |
| 4. Motion in a plane | 1 | 1 | - |
| 5. Laws of Motion | 1 | 1 | - |
| 6. Work Energy & Power | 1 (or) | 1 | 1 |
| 7. System of particles and Rotational Motion | 1 | 1 | - |
| 8. Oscillations | - | - | 1 |
| 9. Gravitation | 1 (or) | 1 | - |
| 10. Mechanical Properties of Solids | 1 (or) | 1 | - |
| 11. Mechanical properties of Fluids | 1 (or) | 1 | - |
| 12. Thermal properties of Matter | 1 | 1 | - |
| 13. Thermodynamics | 1 (or) | 1 | 1 |
| 14. Kinetic Theory | 1 | - | - |

**Note:** I.P.E paper contains '3' sections (A, B & C)

- Section-A contains Total '10' Questions (S.No. 1 to 10). All the '10' Questions should be answered. For each correct explanation 2 marks. $(10 \times 2 = 20$ marks)
- Section-B contains Total '8' Questions (S.No. 11 to 18). Any six questions should be answered. For each correct explanation '4' marks. $(6 \times 4 = 24$ marks)
- Section-C contains Total '3' Questions (S.No. 19 to 21). Any two Questions should be answered. For each correct explanation '8' marks. $(8 \times 2 = 16$ marks)

**Writer:**
G.V. Chandra Sekhar
Subject Expert

**BANK EXAMS**
**English**

*In many competitive examinations especially Bank Examinations these days as you know, English is one of the subjects in which your knowledge is tested. In fact your proficiency in English comes handy and plays a decisive role not only in the written exam but also in the interview and in your job and career later. Therefore it is imperative on your part to have a good working knowledge of English.*

**ప్రతిభ**

# English plays a decisive role in..

Generally in these exams questions are set to test a candidate's ***four*** language skills namely *Reading, Writing, Listening and Speaking*. While in the written exam his /her reading and writing skills are put to test, in the interview his/her listening and speaking skills are tested. Acquiring some sound knowledge in these skills needs a prolonged and well planned practice. Again in the *Preliminary* exam, 30 questions in English language are to be answered in 15 - 20 minutes. Candidates need to have *speed* and *accuracy here* and a thorough *practical knowledge* of aspects like grammar and vocabulary immensely helps them. That "How to acquire these four skills and practical knowledge in them" may be a big question before you. In fact this is the problem of most of the candidates who appear for bank and other competitive exams.

★ According to one survey only 10 percent of Indians today can understand what is said and written in English and just two percent of us are really proficient in this language! Among us again there are many great writers than great speakers in English.

★ There are two ways in which you can acquire skills to use English effectively. First of all, pick up the habit of reading English newspapers and magazines daily. This helps you understand grammar, usage and vocabulary, besides improving your levels of general awareness. Listening to people who speak in English and watching English programmes on T V will also help you understand better the nuances in listening and speaking skills. Secondly, learn English grammar and other aspects in an orderly and systematic way. One popular method is first of all to have a thorough knowledge of *Parts of Speech*. This is essential as it makes learning about other things like the use of *Articles, Tenses, Voice and Transformation Sentences easier*.

## Parts Of Speech

Parts of Speech are nothing but different kinds of words in English. There are about *one million words* in the language today and all these words, depending on the roles they play in a sentence, can be divided into eight groups. They are *Nouns, Pronouns, Verbs, Adverbs, Adjectives, Prepositions, Conjunctions, and Interjections*. Let us talk about Nouns in a nutshell.

## Nouns

What is a Noun? The word Noun is from the Latin word,"Nomen" meaning 'Name'. So a noun is a 'word used for the name of a person, place and a thing'. Here 'Thing' means visible items like gold, silver, and wood, and invisible items like, anger, hunger, love, and wisdom. In the following examples:

1) **Balu** is a great **singer.**

2) **Bengaluru** is a beautiful **city**.

Here Balu, singer, Bengaluru and city are nouns. Since there are many thousands of nouns, experts have divided them into Five groups and they have some striking and distinctive features.

## Kinds of Nouns

1) Proper Nouns
2) Common Nouns
3) Collective Nouns
4) Abstract Nouns
5) Material Nouns



### *Proper Nouns*

It is a noun used for the name of a particular person, place, or a thing. In the above examples both Balu and Bengaluru are proper nouns.

**Features:**

1) They usually begin with a capital letter. For example Modi, Prasad, London, Mumbai.
2) We do not generally use Articles with them (Except in some special cases).

### *Common Nouns:*

It is a noun used in general or commonly. We can use them to anybody without any restrictions. For example in place of Balu, we can say 'Suneetha is a singer or Geethamadhuri is a singer' Therefore they are called Common Nouns.

**Features:**

1) Most of Them have both singular and plural forms. For example, boy - boys, book - books, teacher - teachers.
2) We as a rule use Articles with them (except in some special cases).

### *Collective Nouns*

It is a noun used for a group of persons and a collection of things. For example in the sentence 'The class is studying grammar', the word "class" stands for a group of students.

**Features:**

1) Most of them have both singular and plural forms. For example team - teams, army - armies, pack - packs, family - families.
2) We use Articles with them (except in some special cases).

### *Abstract Nouns*

These are nouns used for our ideas, thoughts, feelings and stages in our life. For example Anger, Hunger, Love, and Knowledge, Childhood, Motherhood, English and Physics. are Abstract nouns. As these nouns stand for 'Shapeless' or 'Formless' things, we call them "Abstract Nouns". As the word Motherhood is 'drawn' from the common noun, Mother, and the word Childhood is 'taken' from the common noun Child, they are called "Abstract" Nouns.

**Features:**

1) Most of them have only one form. (in journalism some use words like 'deaths', 'moneys', 'hungers').
2) We do not usually use Articles with them (except in some special cases when talking about a particular situation like 'The health of the CM is improving').

**Send your feedback to**
pratibhadesk@eenadu.net

### *Material Nouns*

Nouns used for the names of materials are Material Nouns. Gold, Silver, Iron, Copper, and Sugar. Since these materials have a shape and form, we can call them "Concrete Nouns".

**Features:**

1) Most of them have only one form.
2) We do not use Articles with them (except in some special cases like in comparisons - 'The Iron of India is superior to the Iron of Japan')

★ **Note:** For some grammarians, Nouns are of just two kinds - Concrete Nouns and Abstract Nouns. They put Proper Nouns, Common Nouns, Collective Nouns, and Material Nouns under the 'Concrete Nouns' category.

In many Competitive exams questions on Nouns often appear. Here are a few examples:

**1.** Mohan (1)/ always gives me (2)/ some good (3)/ advices (4)/. No error (5).
*(Answer 4 as Advice has no plural form)*

**2.** This (1)/ chair (2)/ is made (3)/ of the Iron (4)/ No error (5).
*(Answer 4 as no Article is used before a material noun when used in a general sense).*

**3.** My son (1)/ has learnt (2)/ alphabets (3)/ very easily (4)/ No error (5).
*(Answer 3 as 'alphabet' is used in singular to mean 'English letters')*

### *Countable Nouns*

Nouns which have both singular and plural forms are Countable Nouns. Most of our Common Nouns and Collective Nouns are Countable Nouns.

### *Uncountable Nouns*

Nouns which cannot be counted as 1, 2, 3, are Uncountable Nouns. Most of our Abstract Nouns, and Material Nouns come under this group.




**Writer:**
**M.Somasekhar Prasad**
**Senior Faculty**
**RACE Institute**


## Some Special Points

1) Some nouns are always plural: Trousers, shorts, ashes, tidings, riches, alms, proceeds, spectacles, scales, annals, stairs, customs, and wages. They usually take a plural verb except words like 'wages'- "The wages of sin is death" (The Bible). It also takes a plural verb some times like in the sentence,'Their wages are paid in full'.
2) Some Nouns are always Singular: information, luggage, money, fun, health, luck, staff, poetry, paper, stationery, harm, rubbish, pollution, leisure, conduct.
3) Some Nouns are Plural in form but Singular in meaning: innings, civics, linguistics, news, gallows. and subjects like physics, economics, mathematics.
4) Some Nouns are Singular in form but Plural in meaning: police, infantry, alphabet, cattle, poultry, peasantry, clergy.
5) Some Nouns have only one form but we can use them both as Singular and Plural: head quarters, deer, sheep, means, species, yolk.

A thorough knowledge of nouns helps you a lot in many ways and especially it helps you understand other Parts of Speech easily. And using just nouns, you can write powerful, and excellent sentences. Here are some such sentences:

✪ "I have nothing to offer but blood, toil, tears, and sweat"
*- Winston Churchill*

✪ "Friends, Romans, countrymen, lend me your ears; I come to bury Caesar, not to praise him"
*- Shakespeare*

✪ "The only thing we have to fear is fear itself"
*- Shakespeare*

✪ "Surely goodness and mercy shall follow me all the days of my life"
*- The Bible*

✪ "When beggars die there are no comets seen; The heavens themselves blaze forth the death of princes"
*- Shakespeare*

**ఉద్యోగాలు**

### స్టాఫ్ సెలక్షన్ కమిషన్

స్టాఫ్ సెలక్షన్ కమిషన్ సదరన్ రీజియన్ కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

★ ఖాళీలు: 66

★ టెక్నికల్ సూపరింటెండెంట్ - 3. అర్హత: హ్యాండ్లూమ్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ టెక్నాలజీలో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.

★ వర్క్ షాప్ సూపరింటెండెంట్ - 1. అర్హత: మెకానికల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ.

★ సీనియర్ ఇన్‌స్ట్రక్టర్ (వీవింగ్) - 1. అర్హత: టెక్స్‌టైల్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు అనుభవం అవసరం.

★ వయసు: 30 సంవత్సరాలకు మించకూడదు.

★ మెడికల్ అటెండెంట్ - 34. అర్హత: పదోతరగతి ఉత్తీర్ణులై ఉండాలి. కేంద్ర/ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రాథమిక చికిత్సలో సర్టిఫికెట్ పొంది ఉండాలి. వయసు: 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ లేడీ మెడికల్ అటెండెంట్ - 15. అర్హత: మెట్రిక్యులేషన్ లేదా తత్సమాన విద్యార్హతతోపాటు కేంద్ర/ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రాథమిక చికిత్సలో సర్టిఫికెట్ పొంది ఉండాలి. వయసు: 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ కన్జర్వేషన్ అసిస్టెంట్ - 2.

★ జూనియర్ కన్జర్వేషన్ అసిస్టెంట్ - 9. పదోతరగతితోపాటు సివిల్ ఇంజినీరింగ్‌లో ఐటీఐ అవసరం. వయసు: 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ ఎవల్యూషన్ అసిస్టెంట్ - 1.

★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

★ ఎంపిక: కంప్యూటర్ ఆధారిత రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

★ దరఖాస్తు రుసుము: రూ.100. ఎస్సీ/ ఎస్టీ/ మహిళలు, దివ్యాంగులు, ఎక్స్-సర్వీస్‌మెన్లకు ఫీజు నుంచి మినహాయింపు లభిస్తుంది.


★ చివరి తేదీ: ***24 సెప్టెంబరు***

★ వెబ్‌సైట్: **www.sscsr.gov.in**

# హాయ్! బుజ్జీ!!

# అక్క బాటలో నడిచేద్దామా!

సింధు అక్క తెలిసే ఉంటుందిగా... పరిచయం చేయక్కర్లేని పేరు... బ్యాడ్మింటన్‌లో దూసుకుపోతోంది.... ఆమధ్య ఒలింపిక్స్‌లో పతకం పట్టేసి బోలెడంత పేరు తెచ్చేసుకుంది... మరి ఇప్పుడైతే ఏకంగా ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో రజతం సంపాదించేసింది... ఇది మొదటిసారేం కాదు... ఇది వరకే ఈ అక్కకు ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో రెండు పతకాలొచ్చాయి... అయితే ఇవన్నీ ఒక్కసారిగా వచ్చిపడలేదు.... ఎంతో శ్రమ, సాధనతో సాధ్యమయ్యాయి.... మరి సింధు అక్క అన్ని విజయాలు ఎలా సాధిస్తుందో తెలుసుకుందామా!



ఈ రోజు జాతీయ క్రీడా దినోత్సవం

ఇన్నిన్ని విజయాలు... భలే భలే పతకాలు... వరుసగా ఒక్కొక్కటిగా సింధు అక్క దగ్గరకొచ్చేస్తున్నాయ్. ఆమె లక్ష్యాలకు గెలుపు సూత్రాలేంటో చూద్దాం.. వాటిని మనమూ పాటించేద్దాం. ఎక్కువ ఇష్టపడుతున్నది అటు ఆటైనా ఇటు చదువైనా గెలుపు మంత్రంతో దూసుకుపోదాం. క్రమశిక్షణ, ప్రణాళిక, పట్టుదలతో అనుకున్నది సాధించేద్దాం. ఇంతకీ అక్క ఇందుకు ఏం చేసిందో ముందు చూద్దాం.

సింధు అక్క చిన్నప్పుడు సరదాగా బ్యాడ్మింటన్ ఆట ఆడటం మొదలుపెట్టింది. దానిపైనే ఎంతో ఇష్టం పెంచుకుంది. బ్యాడ్మింటన్ క్రీడాకారుడు గోపీచంద్‌ని ఆదర్శంగా తీసుకుని ఎనిమిదేళ్ల వయసు నుంచే ఈ ఆటలో ముందుకు నడిచింది. అంతర్జాతీయ స్థాయికి చేరుకోవడానికి కష్టపడింది.

నిజానికి ఈ అక్క వాళ్ల అమ్మానాన్న వాలీబాల్ క్రీడాకారులు. చిన్నప్పుడు వాళ్ల నాన్న వాలీబాల్ ఆడుతుంటే పక్కనే ఉన్న కోర్టులో ఈ అక్క బ్యాడ్మింటన్ ఆడేది. ఆ ఆసక్తి మరింత పెంచుకుని బ్యాడ్మింటన్‌లోనే శిక్షణ తీసుకోవడం మొదలుపెట్టింది. రకరకాల పోటీల్లో ఆడేది. మీకు తెలుసా? సింధు అక్క అంత చిన్నవయసులోనే ఎప్పటికప్పుడు లక్ష్యాన్ని గురిగా పెట్టుకునేది. తన ముందున్న పోటీనే కసిగా ఆడేది. అలా అండర్ - 10లో ఆడితే అందులో గెలవడమే తన లక్ష్యం. అండర్ - 13లో ఆడుతున్నప్పుడు ఆ స్థాయిలో విజయం సాధించాలి అనుకునేదట. అంచెలంచెలుగా మెరుగ్గా ఆడటం నేర్చుకుంది. ఏ రంగంలోనైనా ఎదగాలంటే ఒక్కో మెట్టు ఎక్కి ఇలా ముందుకు వెళ్లాల్సిందే.

మనం పరీక్షలకు ముందు ఉదయాన్నే లేచి చదువుకోమంటే మారాం చేస్తాం... కానీ ఈ అక్క తన విజయాల కోసం చిన్నప్పటి నుంచే బోలెడంత సాధన చేసేది. అండర్ - 10 నుంచే గోపీ చంద్ దగ్గర శిక్షణ తీసుకోవడం మొదలుపెట్టింది. రోజూ గంటల తరబడి కష్టపడేది. ఒలింపిక్స్ సమయంలోనైతే మూడు నెలల ముందు నుంచే సాధన చేసేది. ప్రణాళికతో ముందుకెళ్లింది. బలహీనతల్ని అధిగమించడానికి తగిన జాగ్రత్తలు తీసుకుంది. ఫిట్‌నెస్ కోసం తనకెంతో ఇష్టమైన ఐస్‌క్రీం, బిర్యానీలాంటి వాటిని తినడం కూడా మానేసిందట. ఒకసారి గెలిచానని అలాగే ఉండిపోకుండా మళ్లీ కొత్త లక్ష్యం పెట్టుకుంటూ దానికోసం మళ్లీ శ్రమిస్తూనే ఉంది.

■ 'ఏ రంగంలోనైనా విజయం సాధించాలంటే లక్ష్యాల్ని ఏర్పాటు చేసుకుంటూ ముందుకు వెళ్లాలి. ఓటమితో ఆగిపోవద్దు. కష్టపడాలి. త్యాగాలు చేయాలి. అన్నింటికీ మించి భయం లేకపోవడమే మన అతి పెద్ద బలం' అంటూ మనకు సందేశం ఇస్తోంది సింధు అక్క. మనమూ ఈ అక్కను ఆదర్శంగా తీసుకుందాం. మనకు నచ్చిన రంగంలో గెలుపు కోసం ఇప్పటి నుంచే ముందుకు నడుద్దాం. ఏమంటారు మరి!?

| | | | | |
|---|---|---|---|---|
| 2012- వరల్డ్ ర్యాంకింగ్స్‌లో చోటు | 2013- ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో కాంస్యం | 2014- ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో కాంస్యం | 2016- ఒలింపిక్స్‌లో రజతం | 2017- తాజా ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో రజతం |

జీవితానికి కొలమానం డబ్బు కాదు సంతృప్తి, సంతోషం

– భర్తృహరి

## ఒకే ఒకటి

ఆధారాలతో తెలుగు పదాలు నింపండి

1. Poet క ☐
2. Dream క ☐
3. Elephant క ☐
4. Eye క ☐
5. Frog క ☐
6. Stick క ☐
7. Story క ☐
8. Pen క ☐

- కె.గోపాల పిళ్లై, సంతపేట

## పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Exact = సరైనది
- సుతుడు = కొడుకు

## నవ్వుల జల్లులు!

**కిట్టు:** నాకు చాలా భయంగా ఉందిరా...
**బిట్టు:** ఎందుకు?
**కిట్టు:** మన బడిలో ప్రదర్శనకు ఉంచిన బొమ్మను పగలగొట్టేశాన్రా...
**బిట్టు:** ఎంత పనిచేశావురా. అసలే ఆ బొమ్మ వందేళ్ల క్రితందట.
**కిట్టు:** అయితే ఫర్వాలేదులే. నేనింకా కొత్తదేమో అనుకున్నా!

**టీచర్:** రఘూ! ఈ మధ్య బడికి రావట్లేదేంటి?
**రఘు:** మీరే కదా టీచర్! ఇంటి దగ్గర కష్టపడి చదవమన్నారు!

- బి. రామారావు, నిజామాబాద్

## చిలిపి ప్రశ్న

విదేశాల్లో ఉన్న వారు ఇక్కడి బంధువులతో ఎలా మాట్లాడతారు?

– గుడ్ల అన్నాజీరావు, పొందూరు

## ఎవరు భిన్నం?



## పట్టికలో పదాలు

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| O | X | B | E | N | O | H | P | O | X | A | S |
| T | R | I | A | N | G | L | E | M | A | X | A |
| T | E | P | M | U | R | T | A | C | Y | F | C |
| K | C | J | Q | K | F | R | C | L | A | L | L |
| Z | O | L | H | I | I | O | O | C | O | U | A |
| Y | R | U | O | M | R | P | I | J | L | T | R |
| P | D | G | B | D | H | N | N | T | L | E | I |
| I | E | A | I | O | O | A | I | U | E | M | N |
| A | R | O | N | M | B | P | R | B | C | U | E |
| N | N | E | R | Z | Y | C | R | A | S | R | T |
| O | S | A | O | R | G | A | N | A | D | D | F |
| T | H | R | A | T | I | U | G | O | H | I | K |

ACCORDION, BANJO, CELLO, CLARINET, DRUM, FLUTE, GUITAR, HARMONICA, HARP, MARIMBA, ORGAN, PIANO, RECORDER, SAXOPHONE, TRIANGLE, TRUMPET, TUBA, XYLOPHONE

జవాబులు: ఒకే ఒకటి: 1. కవి 2. కల 3. కరి 4. కన్ను 5. కప్ప 6. కర్ర 7. కథ 8. కలం
చిలిపిప్రశ్న: నోటితోనే! ఎవరుభిన్నం : a


## డాల్ఫిన్లు గుంపులుగా నిద్రిస్తాయా?

ఎందుకు? ఏమిటి? ఎలా?

**ప్రశ్న:** డాల్ఫిన్ల సంగతులేంటి? అవి గుంపులుగా నిద్రిస్తాయట నిజమేనా?

- షేక్ బికారి, హైదరాబాద్

**జవాబు:** డాల్ఫిన్లు సముద్రపు నీటిలో నివసించే వేల్స్ జాతికి చెందిన అతి తెలివైన క్షీరదాలు. ఇవి ప్రపంచవ్యాప్తంగా లోతైన సముద్రపు నీటిలో చేపల్ని ఆహారంగా తీసుకుంటూ జీవిస్తాయి. ఇవి మామూలుగా బూడిద రంగులో ఉంటాయి. వీపు భాగం మాత్రం నల్లగా ఉంటుంది. డాల్ఫిన్లు చలాకీతనానికి పేరొందినవి. ఇవి నీటి నుంచి ఉపరితలంలోని గాల్లోకి గెంతుతూ చూపరులకు ఆహ్లాదం కల్గిస్తాయి. సముద్రంలో నావల వెంటే ఈదుతుండటం వాటికి సరదా. ఆవిధంగా అవి తమ శక్తి, సామర్థ్యాలను పెంపొందించుకుంటాయని శాస్త్రవేత్తల భావన. ఇవి ఒంటరిగా ఉండకుండా ఐదు నుంచి వందల సంఖ్యలో గుంపులుగా ఉంటాయి.



జీవశాస్త్రజ్ఞుల పరిశోధన ద్వారా డాల్ఫిన్లు నిద్రపోతున్నప్పుడు అవి నీటిలో ఒక వృత్తాకార మార్గంలో ఈదుతూ ఉంటాయి. అవి నిద్రించేటప్పుడు ఒక సమయంలో వాటి మెదడులోని సగభాగం మాత్రం నిద్రావస్తలోకి జారుకుంటుంది. మిగతా సగం మేల్కొని ఉంటుంది. అందువల్ల మందలోని ఒక్కో డాల్ఫిన్ ఆ మంద నుంచి విడిపోకుండా వాటితో కలిసే ఉండటానికి వీలవుతుంది. డాల్ఫిన్లు మేలుకొని ఉన్నప్పుడు ఈలల ద్వారా సంకేతాలు పంపుకుంటాయి. తద్వారా అవి ఒక దాని ఉనికిని మరోటి సులభంగా కనిపెట్టగలవు. కానీ అవి నిద్రలో ఉన్నప్పుడు అలా శబ్దాలు చేస్తే శత్రువులను ఆ ధ్వనులు ఆకర్షిస్తాయి. అందువల్ల వాటి ప్రాణాలకే ప్రమాదం. అందుకే డాల్ఫిన్లు నిద్రపోతున్నప్పుడు ఒంటరిగా ఉండకుండా గుంపులుగా ఏర్పడి వృత్తాకార మార్గంలో నిశ్శబ్దంగా తిరుగుతూ ఉంటాయి.

- ప్రొ॥ ఈ.వి.సుబ్బారావు, హైదరాబాద్



చూపులేని దివ్యాంగ ఉద్యోగుల కార్యవర్గం ఇదే

# చూపులేని దివ్యాంగ ఉద్యోగుల కార్యవర్గం ఎన్నిక

**కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే:** జిల్లాకేంద్రంలో చూపులేని దివ్యాంగ ఉద్యోగుల కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ప్రతినిధులు పేర్కొన్నారు. అధ్యక్షుడిగా శివాగౌడ్, కార్యదర్శిగా రవీందర్, ఉపాధ్యక్షుడిగా గౌతమ్, ఉప కార్యదర్శిగా సుధాకర్, కోశాధికారిగా గోపాల్, ఎక్జిక్యూటివ్ సభ్యులు లక్ష్మణ్, సుజాత, సునీత తదితరులు ఎన్నికయ్యారు.

# 30న తెలంగాణ విద్యుత్తు కార్మిక సంఘ సర్వసభ్య సమావేశం

**కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే:** తెలంగాణ విద్యుత్తు కార్మిక సంఘం సర్వసభ్య సమావేశాన్ని బుధవారం నిర్వహిస్తున్నట్లు సంఘం ప్రతినిధులు గౌస్, సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాకేంద్రంలోని వరలక్ష్మీ గార్డెన్స్‌లో ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభం కానుందన్నారు. ఉపకేంద్రం ఆపరేటర్లు, స్పాట్ బిల్లింగ్ ఆపరేటర్లు తప్పనిసరి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# 30న ఉమ్మడి జిల్లా స్థాయి విలువిద్య పోటీలు

**దోమకొండ, న్యూస్‌టుడే:** దోమకొండలోని గడీ కోటలో ఈ నెల 30న నిజామాబాద్, కామారెడ్డి జిల్లా స్థాయి విలువిద్య పోటీలు నిర్వహించనున్నట్లు పీడీ నర్సింహారెడ్డి తెలిపారు. ఉభయ జిల్లాలకు చెందిన విద్యార్థులు పోటీల్లో పాల్గొనవచ్చని తెలిపారు. అండర్ -14, 17, 19 విభాగాల్లో బాలబాలికలకు వేర్వేరుగా పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొనే వారు దోమకొండలోని విలువిద్య శిక్షణ కేంద్రం, బాలుర పాఠశాలలో సంప్రదించాలని కోరారు. లయన్స్ క్లబ్ వివేకానంద ఆర్థిక సాయంతో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## ఈటీవీలో ఈనాడు

**ఉదయం**

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ప్రమాదాల నివారణకు మంగళవారం ఆంజనేయస్వామిని ఎలా పూజించాలి? సింహ ద్వారంపై వక్రతుండ వినాయకుడి ప్రతిమ పెడితే అదృష్టం కలిసొస్తుందా?,08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: పిల్ల నచ్చింది (శ్రీకాంత్, రచన).

**మధ్యాహ్నం**

12-00: అభి'రుచి': ఘుమఘుమలు 'రాజ్‌మా బటర్ కర్రీ' మీచేతివంట 'వాల్‌నట్ బ్రౌనీ', 'తందూరీ ఆలూ', జస్ట్ ఏ మినిట్ 'బేబీకార్న్ మంచూరియా' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ: (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

**సాయంత్రం**

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: జబర్దస్త్ (రిపీట్), 05-30: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం), (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్)

**రాత్రి**

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: సైసై సయ్యారే: దర్శకేంద్రుడి పాటల సందడి..., 10-30: 'ఫన్' డే (స్పెషల్ కామెడీ ప్రోగ్రాం).

## ఈటీవీ ప్లస్

**ఉదయం** 11:00 కిక్ రిపీట్
**మధ్యాహ్నం** 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు రిపీట్
01:15 టాప్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు
03:00 తారక్ మామా అయ్యో రామ రిపీట్
03:30 సినిమా చూపిస్త మావ రిపీట్
**సాయంత్రం**
04:30 నా షో నా ఇష్టం రిపీట్
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
**రాత్రి**
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 హంగామా
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 నా షో నా ఇష్టం రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

## ఈటీవీ లైఫ్

★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
★ డా. ఈటీవీ (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
★ యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 10:30, 11:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, సా. 4:00, రా. 09:00)
★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ. 9:30, మ. 2:00, రా. 7:00)
★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (ఉ. 10:00, మ. 2:30, రా. 9:30)
★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)

## ఈటీవీ సినిమా

'కింగ్' నాగార్జున పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక చిత్రమాలిక

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: అగ్ని (నాగార్జున), 10-00: మార్నింగ్ షో: మురళీ కృష్ణుడు (నాగార్జున, రజని), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: కెప్టెన్ నాగార్జున (నాగార్జున, ఖుష్బూ), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఆకాశ వీధిలో... (నాగార్జున, రవీనాటాండన్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: గీతాంజలి (నాగార్జున, గిరిజ), 10-00: మై ఛాయిస్ (స్పెషల్ ప్రోగ్రాం).

## ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ష్రింప్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ చికెన్ పాస్తా సలాడ్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – ఫ్రైడ్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ మూంగ్ స్ప్రౌట్స్ దోశ, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – పాల కాయలు & మంగై అగ్రి, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – పాల రొట్టె, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (డయాబెటిక్ రెసిపీ) – స్పైసీ మింట్ పాప్‌కార్న్, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - ఆకాకరకాయ పులుసు, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా (తమిళనాడు క్యూసైన్) - శైవ మీన్ కుజుంబు, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – కార్న్ అండ్ స్పినాచ్ సూప్, మ.12.30, రా.8.45: "కా అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - బెండకాయ సలాడ్, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - అజ్వాయిన్ రాజ్మా కట్‌లెట్స్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (మెక్సికన్ స్పెషల్)– బర్మెస్ కోకోనట్ & చికెన్ నూడుల్స్ సూప్ అండ్ టొంగై, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - ఫూల్ మఖనీ కర్రీ, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – రాగి కుకీస్ & బేక్డ్ పొటాటో, మ.2.15, రా.10.30: ఛెఫ్స్ స్పెషల్ – కొబ్బరి పులావ్, మ.2.30: చోటా షెఫ్ – టెంకాయ పొంగణాలు, మ.3.30: ఆహారవీధిలో – ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.5.15: స్నాక్స్ - తీపి ఉండ్రాళ్ళు.

## ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

**ఉదయం:** 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ⁰, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 ⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీమహాగణపతి ఆలయం, బరంపురం, ఒడిశా, 5-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

## ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

**ఉదయం:** 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ⁰, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్),10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 ⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ సిద్ధి వినాయక మందిరం, రేజింతల్, సంగారెడ్డి జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ,10-00 ఘంటారావం,10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్).

## ఏ ఛానల్లో ఏముంది.. 29-08-2017

**ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు(అష్టాదళ పాద పద్మారాధన సేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయె - ఆంజనేయస్వామి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 అలిమేలు మంగ చరితం - నృత్యరూపకం, 11-30 ప్రత్యేక వార్తలు + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 భగవద్గీత - బాలవికాసం, 03-30 లక్ష్మీ తిరుపతమ్మ కథ, **సాయంత్రం:** 04-00 శ్రీదేవీ కటాక్షం, 04-30 క్షేత్రదర్శిని, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం - శ్రీనివాసగద్యం - హనుమాన్ చాలీసా, 08-00 భక్తి చైతన్యం, 08-30 ధర్మసోపానాలు - చాగంటి, 09-00 ఆలయ దర్శనం - మహారాష్ట్ర 09-30 దేవీసప్తసతి - శ్రీ సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనికపర్వం.

**ఉదయం:** 06-00 శ్రీలలితా సహస్రం, 06-30 హనుమాన్ చాలీసా, 07-00 అర్చన, 07-30 కనకధారస్తోత్రం, 08-00 గణపతి దర్శనం, 08-30 మహాగణపతిం (లైవ్), 09-00 సంపూర్ణ రామాయణం, 11.00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-00 కనకధారస్తోత్రం, 05-30 హనుమాన్‌చాలీసా, 06-00 శ్రీలలితా సహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృత కలశం, 08-00 మహాగణపతిం (లైవ్), 08-30 రామాయణ తరంగిణి, 09-00 జై.. జై.. గణేశా, 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు.

**ఉదయం:** 07-00 టెలీషాపింగ్, 07-30 ఓంకారం, 08-00 సినిమా: ఇద్దరమ్మాయిలతో, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: బుజ్జిగాడు.

**ఉదయం:** 07-00 మహాభారతం, 08-00రాశి ఫలాలు, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: శ్రీరామదాసు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమ పువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: నీకు నేను నాకు నువ్వు, **సాయంత్రం:** 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీకళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమపువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

**ఉదయం:** 06-00 టెలి షాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: మా ఆవిడ మీదొట్టు మీ ఆవిడ చాలా మంచిది, 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్) , 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: బిల్లా, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 సినిమా: వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్.

**ఉదయం:** 06-40 రష్ అవర్ 2, 08-25 ది లెజెండ్ ఆఫ్ టార్జాన్, 10-26 బ్రూస్ లీ : ది లెజెండ్, **మధ్యాహ్నం:** 11-59 మ్యాన్ ఆఫ్ స్టీల్, 02-28 ది ఇటాలియన్ జాబ్, **సాయంత్రం:** 04-26 వెల్‌కమ్ టు ది జంగిల్, 06-15 బ్యాట్‌మ్యాన్ వర్సెస్ సూపర్ మ్యాన్: డాన్ ఆఫ్ జస్టిస్, **రాత్రి:** 09-00 ది హ్యాంగ్ ఓవర్ పార్ట్ 2, 10-54 ట్రాన్స్‌ఫార్మర్స్ : రివెంజ్ ఆఫ్ ది ఫాలెన్.



# కొర్రమీను, బొమ్మె చేపల పెంపకం

కొర్రమీను, బొమ్మె చేపల పెంపకంలో తీసుకోవల్సిన జాగ్రత్తలను కంపసాగర్ కేవీకే శాస్త్రవేత్త కె.వీరాంజనేయులు సూచించారు. వీటిని గాలి పీల్చే చేపలు అంటారు. ఇవి అనుబంధ శ్వాసాంగాలతో గాలిని పీల్చుతుంటాయి. అందువల్ల నీటి బయట కూడా చాలా సమయం బతుకగలుగుతాయి. ఇవి మాంసాహార చేపలు. వీటిలో కొవ్వు, ముళ్ళు చాలా తక్కువ. మాంసకృత్తులు, ఇనుము, అయోడిన్, విటమిన్లు ఎ,డి,ఇ,కె తోపాటు ముఖ్యమైన అమైనో ఆమ్లాలు అధికంగా ఉంటాయి. కొలెస్ట్రాల్ అసలు ఉండదు.

**ఆహారపు అలవాట్లు:** ఇవి బతికి ఉన్న జీవులను ఆహారంగా తీసుకోవడానికి ఇష్టపడతాయి. అనుబంధ ఆహారం కూడా వీటికి అలవాటు చేయవచ్చు. పిల్ల దశలో ఎక్కువగా జంతు సంబంధ ప్లవకాలను, లార్వాలను తింటాయి. ఫింగర్‌లింగ్ దశ, పూర్తిగా పెరిగిన చేపలు చిరుకప్పలను, చిన్న చిన్న చేపలను ఆహారంగా తీసుకుంటాయి. ఆహారాన్ని వేటాడి పట్టుకుని తినడం వీటికి ఇష్టం.



కొర్రమీను చేపలు

**ప్రత్యుత్పత్తి:** కొర్రమీను చేపలు జూన్-ఆగస్టు, నవంబర్-డిసెంబర్ మాసాల్లో సంతానోత్పత్తి జరుపుతాయి. ఇవి నీటిలో కలుపు మొక్కల మధ్య గుడ్లు పెడతాయి. గుడ్లు పెట్టడం, పిల్లల పరిరక్షణను ఆడ, మగ చేపలు కలిసి చేపడతాయి. గుడ్లు 1.2-1.5 మి.మీ. పరిమాణంలో పసుపు రంగులో ఉంటాయి. 24 -35 గంటల్లో గుడ్ల నుండి పూర్తిగా ఎదగని చేప పిల్లలు వస్తాయి. గుడ్డు నుండి బయటికి వచ్చిన తొలిరోజు చేపపిల్ల 3.0-4.5 మి.మీ. పొడవు ఉంటుంది. 10 రోజుల్లో నారింజ రంగులోకి మారుతుంది. తరువాత శరీరం నలుపు, బూడిద వర్ణంలోకి మారుతుంది.

**పెంపకం:** కొర్రమీను చేపలను మోనోకల్చర్ (ఒకే జాతికి చెందిన చేపల పెంపకం) పద్ధతిలో పెంచుతారు. ఇవి అన్ని రకాల మంచినీటి కుంటల్లో పెరుగుతాయి. తక్కువ ఆక్సిజన్, తక్కువ లోతు ఉన్న నీటిలో కూడా వీటిని పెంచవచ్చు. నీరు పారే కాలువలు, పెద్ద జలాశయాల్లో కేజ్ చట్రాలను అమర్చి ఈ చేపలను విజయవంతంగా పెంచవచ్చు, చెరువులోని నీటిని తీసివేసి మళ్లీ చెరువును నింపే వసతి ఉన్నప్పుడు.. ఎక్కువ సాంద్రతలో చేప పిల్లలను వేసి అధికోత్పత్తి పొందవచ్చు, వేసిన చేప పిల్లల సంఖ్య, సరైన ఆహారం, మంచి యాజమాన్య పద్ధతులను బట్టి ఉత్పత్తి ఉంటుంది. ఇవి సగటున 60-70 సెంటిమీటర్ల పొడవులో కనబడతాయి. సాధారణంగా 9 నెలల్లో 300-500 గ్రా., 11 నెలల్లో 500-800 గ్రా. తూకం పెరుగుతాయి. ఈ సైజు చేపలకు మార్కెట్‌లో మంచి గిరాకీ ఉంటుంది.

– న్యూస్‌టుడే, త్రిపురారం

# పశుపోషణలో ఇప్పుడు చేపట్టాల్సిన చర్యలు

వర్షాకాలం పశుగ్రాసాలకు అనుకూలంగా ఉంటుంది. వర్షాధారంగా అలసంద, పిల్లిపెసర వంటి పశుగ్రాసాల్ని మిశ్రమపంటగా సాగు చేసుకోవటం ద్వారా సత్ఫలితాలు ఉంటాయని సంగారెడ్డి పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు రామారావు రాథోడ్ తెలిపారు. అధిక విస్తీర్ణంలో పశుగ్రాసాల్ని సాగు చేసుకుని వేసవి కాలానికి సైలేజి రూపంలో నిల్వచేసి భద్రపరుచుకోవాలన్నారు. ప్రస్తుతం పశుపోషణలో ఆచరించాల్సిన యాజమాన్య పద్ధతులను వివరించారు.

★ వర్షాకాలంలో నీరు, మేత పరిసరాలు, వాతావరణం కలుషితమవటం, పశువులు ఈదురగాలులు, వర్షపు జల్లులకు గురికావటం, కొట్టాల్లో రొచ్చు, చెత్తాచెదారం చేరటం, నత్తలుండే ప్రదేశాల్లో మేపడం, జోరీగలు, గోమార్లు, దోమల సంఖ్య పెరగటం, వ్యాధిగ్రస్త పశువుల కళేబరాలను ఆరుబయట పడేయటం వల్ల పశువులకు గొంతువాపు, జబ్బవాపు, గాలికుంటు, దొమ్మ తదితర అంటువ్యాధులు, జీర్ణాశయపు జలగవ్యాధి, కుందేటివెర్రి, థైలేరియాసిస్ వంటి వ్యాధులు కూడా సోకుతాయి. వ్యాధుల నివారణకు శుచి-శుభ్రత పాటించాలి. నీరు, మేత కలుషితం కాకుండా చూడాలి. క్లోరినేషన్ చేసిన నీటిని వాడాలి. పశువుల్ని దూర ప్రాంతాలకు తరలించకూడదు.

★ దోమలు, పేలు, మిన్నల్లులు వంటి బాహ్య పరాన్నజీవుల నిర్మూలనకు మందులు పిచికారీ చేస్తుండాలి. తడిసిన, కుళ్ళిన గడ్డిని పశువులకు మేపకూడదు. తప్పని పరిస్థితుల్లో ఎండబెట్టి మేపాలి. దాణా, పశుగ్రాసాలు తడిసి బూజు చేరకుండా జాగ్రత్తగా భద్రపరచాలి.

★ పశువుల నీటి తొట్టిల్లో అయోడోఫర్, మెడిక్లోర్ వంటి మందుల్ని కలుపాలి. మరుగు నీరు వెంటనే పోయేలా చూడాలి.

★ ఉరుములు, మెరుపులు, వర్షపు జల్లుల సమయంలో పశువులను బయటకు వదలకూడదు.

★ వర్షాకాలంలో పాకల్లో తేమఎక్కువగా ఉంటే ఫుట్‌రాట్‌వంటి గిట్టల సమస్యలు ముఖ్యంగా సంకరజాతి ఆవుల్లో ఉత్పన్నమవుతాయి. కాబట్టి పాకల్లో నేలను పొడిగా ఉంచాలి. ఫుట్‌రాట్ చికిత్సకు మందులు వాడాలి.

– న్యూస్‌టుడే, సంగారెడ్డి టౌన్



బుర్రకథ చెబుతున్న కళాకారులు



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న జిల్లా పాలనాధికారి సత్యనారాయణ



ఒగ్గుకథ చెబుతున్న కళాకారులు

# అర్హత గల కళాకారులకు పింఛన్లు

**కామారెడ్డి సాంస్కృతికం, న్యూస్‌టుడే:** యాభై ఏళ్లు దాటిన జానపద కళాకారులు పింఛన్ల కోసం తమ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా పాలనాధికారి సత్యనారాయణ సూచించారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పార్శి రాములు కల్యాణ మండపంలో సోమవారం రాత్రి జిల్లా పౌరసంబంధాల శాఖ, భాషా సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ జానపద దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రస్తుత సమాజంలో ఆధునిక పరిజ్ఞానం పెరగడంతో జానపద కళలు మరుగున పడుతున్నాయన్నారు. జానపద కళకారులు ఆట, పాటల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలను వివరించడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో నేటికీ వీటికి ఆదరణ లభిస్తోందన్నారు. చదువు రాకపోయిన కళాకారులు పాటలు నేర్చుకొని నృత్యాలు చేయడం అభినందనీయమని కొనియాడారు. జాపపద కళాకారులు జిల్లా పాలనాధికారి సత్యనారాయణ ఎదుట చిందు భాగవతం, పల్లెసుద్దులు, ఒగ్గుకథ, బుర్ర కథ, జానపద గీతాలు, కోలాటం, యక్షగానం చేశారు. కార్యక్రమంలో జేసీ సత్తయ్య, జిల్లా బీసీ సంక్షేమాధికారి దేవీదాస్, డీపీఆర్వో పద్మజ, ఎస్సీ సంక్షేమాధికారి అంజయ్య, జిల్లా గిరిజన సంక్షేమాధికారి గంగాధర్, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల జనపద కళాకారుల సంఘం అధ్యక్షుడు రెడ్డిరాజయ్య, రాష్ట్ర ప్రతినిధి లింగయ్య, కళాకారులు మనోహర్‌రావు, వివిధ గ్రామాల కళాకారులు పాల్గొన్నారు.

## గంజ్ నుంచి కల్యాణ మండపం వరకు ర్యాలీ

కామారెడ్డి జిల్లా కేంద్రంలో సోమవారం సాయంత్రం 5 గంటల నుంచి 7 గంటల వరకు జానపద కళాకారులు ర్యాలీ నిర్వహించారు. జై జానపదం... జైజై జానపదం అంటూ కళాకారులు నినాదాలు చేశారు. గంజ్ నుంచి సిరిసిల్లా రోడ్డు, స్టేషన్‌రోడ్డు మీదుగా బాలుర పాఠశాల వరకు, అక్కడి నుంచి నిజాంసాగర్ రోడ్డు, కొత్త బస్టాండు మీదుగా అశోక్‌నగర్‌లోని పార్శి రాములు కల్యాణ మండపం వరకు కొనసాగింది. ప్రాచీన కళలకు ప్రాధాన్యత ఇవ్వాలని, మరుగున పడుతున్న గ్రామీణ జానపదాన్ని బతికించుకుందామని కళాకారులు నినాదాలు చేశారు.

# ముగిసిన ప్రాంతీయస్థాయి ఖోఖో పోటీలు

**నిజాంసాగర్, న్యూస్‌టుడే:** నిజాంసాగర్ జవహర్ నవోదయ విద్యాలయంలో మూడు రోజుల పాటు కొనసాగిన ప్రాంతీయ స్థాయి ఖోఖో పోటీలు సోమవారం రాత్రి ముగిశాయి. ఈనెల 26న ప్రారంభమైన పోటీలు సోమవారం వరకు కొనసాగాయి. ప్రాంతీయస్థాయిలో విజయం సాధించిన క్లస్టర్ల విద్యార్థులు వచ్చే నెల 5 నుంచి అస్సాంలోని కోక్‌రాజ్‌అగ్ జిల్లాలోని బోంగమ్ గావ్ నవోదయలో జాతీయ స్థాయి ఖోఖో పోటీలలో పాల్గొననున్నారు. ప్రాంతీయస్థాయి పోటీలలో శ్రీకాకుళం, కరీంనగర్, కర్నూల్, మండియా, శిమోగా, బీజాపూర్ క్లస్టర్ల పరిధిలోని 54 నవోదయ పాఠశాలల నుంచి 410 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణకు మారుపేరు నవోదయ

క్రమశిక్షణకు మారు పేరు నిజాంసాగర్ జవహర్ నవోదయ పాఠశాల...పాఠశాలలో చదువుతో పాటు క్రీడల్లో మంచి ప్రావీణ్యం వచ్చేలా తీర్చిదిద్దుతారని ఆర్డీవో రాజేశ్వర్ పేర్కొన్నారు విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని ఓడిపోయిన వారు బాధపడకుండా రానున్న పోటీలకు సన్నద్ధం కావాలన్నారు. అనంతరం విజేతలకు అవార్డులను అందజేశారు.

## విజేతల వివరాలు..

★ అండర్-14 బాలుర విభాగంలో విజేత కర్నూల్, రన్నర్‌గా బీజాపూర్.

★ అండర్-14 బాలికల విభాగంలో విజేత కరీంనగర్, రన్నర్‌గా బీజాపూర్

★ అండర్-17 బాలుర విభాగంలో విజేత బీజాపూర్, రన్నర్‌గా కరీంనగర్

★ అండర్-17 బాలికల విభాగంలో విజేత కరీంనగర్, రన్నర్‌గా మండియా

★ అండర్-19 బాలుర విభాగంలో విజేత బీజాపూర్, రన్నర్‌గా కరీంనగర్

★ అండర్-19 బాలికల విభాగంలో విజేత కరీంనగర్, రన్నర్‌గా బీజాపూర్

★ అత్యుత్తమ ప్రతిభ కనపర్చడంతో పాటు మూడు విభాగాల్లో విజేతగా, మరో రెండింటిలో పరాజితులుగా ఉండడంతో కరీంనగర్ క్లస్టర్ ఓవరాల్ ఛాంపియన్ షిప్ సాధించి సత్తా చాటింది.

★ విజేతలకు ఆర్డీవో రాజేశ్వర్, ప్రిన్సిపల్ శేఖర్‌బాబు, ఆదిలాబాద్ ప్రిన్సిపల్ చక్రపాణి, వాయామ ఉపాధ్యాయులు బాబురావు, శేష పూర్వ విద్యార్థి సంఘం సభ్యులు నాగవేందర్ చేతుల మీదుగా జ్ఞాపికలతో పాటు షీల్డ్‌లను అందజేశారు. పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో జ్ఞాపికలను అందజేశారు.



ఓవరాల్ ఛాంపియన్ షిప్ సాధించిన కరీంనగర్ క్లస్టర్



అండర్-17 బాలికల విభాగంలో విజేత కరీంనగర్ క్లస్టర్



నిజాంసాగర్ విద్యార్థినుల ప్రదర్శన

# నేడు జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు

**కామారెడ్డి క్రీడావిభాగం, న్యూస్‌టుడే:** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో మంగళవారం ఉదయం 10 గంటలకు జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు ప్రారంభమవుతాయని జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి వెంకటి తెలిపారు. అండర్ -14, 17 బాల, బాలికలు ఈ పోటీల్లో పాల్గొనవచ్చని సూచించారు. ఉదయం 10 గంటల వరకు తమ పేర్లు వ్యాయామ ఉపాధ్యాయుడు అనిల్‌కుమార్ వద్ద నమోదు చేసుకోవాలని సూచించారు. ఇందులో ప్రతిభ చూపిన వారిని ఉభయ జిల్లాల పోటీలకు ఎంపిక చేస్తామన్నారు.